సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 28 ఏప్రిల్ 2024 | పేజీలు 13

మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

పచ్చదనం మీద

# పగ పట్టడం ఏంటి పెద్దారెడ్డి?



తాడిపత్రి మేజర్ న్యూస్

పచ్చదనం మీద పగ పట్టడం ఏంటి పెద్దారెడ్డి అంటూ పుట్లూరు రోడ్డు పరిసర ప్రాంతాలలో పచ్చని చెట్లు నరకడం పై మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన కోసం పచ్చని చెట్లు నరకడం ఎందుకో సమాధానం చెప్పాలన్నారు.ఎంతో కష్టపడి చెట్లు నాటి పచ్చదనం కోసం పెంచితే వాటిని అందరికీ ఎమ్మెల్యే సునకానందం పొందుతున్నారన్నారు.మున్సిపల్ డి.ఈ ఉండి మున్సిపల్ వ్యాన్ ఉపయోగించి ఎన్నికల కోడ్ అమలులో ఉండంగా చెట్లు నరికేశారని, అందువల్ల ముందు డి. ఈ సస్పెండ్ చేయాలని అన్నారు.చెట్లు నరకడంపై కేసు పెడితే 302 కన్నా పెద్ద కేసు నమోదు చేయాల్సి వస్తుందన్నారు.

# ప్రజానాయకుడు

## హిరాపురం ఫయాజ్..



### పుష్కలంగా రాష్ట్రస్థాయి నాయకత్వ లక్షణాలు...

- పేదలంటే అభిమానం.. రూ.కోట్లు విలువ చేసే భూమిని పేదలకు పంచిన మానవతావాది
- మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు విస్తృత ప్రచారం
- వైసిపి స్పష్టమైన హామీ అమలయ్యేదెప్పుడు?

అనంతపురం జిల్లాలో మరీ ముఖ్యంగా తాడిపత్రి నియోజకవర్గంలో పరిచయం అవసరం లేని పేరు హిరాపురం ఫయాజ్. పేదలంటే ఎంతో అభిమానం ఉన్న ఫయాజ్ రూ.కోట్లు విలువ చేసే భూమిని పేదలకు ఉచితంగా పంపిణీ చేశారు.



తాడిపత్రి,మేజర్ న్యూస్ :
రాష్ట్రస్థాయిలో పని చేయగలిగే నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ఉన్న



ఆయనకు ఆ స్థాయిలోనే పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. వైయస్ జగన్మోహన్ రెడ్డి అంటే ఎంతో అభిమానం ఉన్న హిరాపురం ఫయాజ్ ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు పరితపిస్తున్నారు. తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలని.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని.. వైసిపి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటా విస్తృత ప్రచారం చేస్తున్నారు. మరి పార్టీలో చేరే సమయంలో

04




### బిజెపి అభ్యర్థికి రోజురోజుకూ పెరుగుతున్న మద్దతు
### వైసీపీలో రగులుతున్న అసంతృప్తి స్వరాలు
### ఎన్డీఏలోకి వైసిపి ద్వితీయ శ్రేణి నాయకులు

సత్యసాయి జిల్లాలోని ధర్మవరం నియోజకవర్గ రాజకీయం పతాక స్థాయికి చేరుకుంది. ఇక్కడ వైసీపీ తరఫున కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎన్డీఏ ఉమ్మడి బిజెపి అభ్యర్థిగా సత్యకుమార్ యాదవ్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. వీరిద్దరి మధ్య పోటీ రసవత్తరంగా మారింది. వేసవి ఎండలు అటుంచితే ఇక్కడ రాజకీయ వేడి ప్రతి ఒక్కరిని తాకుతోంది. ఇందుకు ప్రధాన కారణం ఆ ఇద్దరు అభ్యర్థుల మధ్య మాటలు తూటాల్లా పేలుతుండడమే.

ధర్మవరం మేజర్ న్యూస్ :



బిజెపి తరఫున పోటీ చేస్తున్న సత్య కుమార్ యాదవ్ ధర్మవరానికి కొత్త కావడంతో ప్రత్యర్థి వైసిపి ఈ ఎన్నికలను తేలిగ్గా తీసుకుంది. మొదట్లో మాదే విజయం అంటూ తేలిగ్గా తీసుకొని ఆనందంలో మురిసిపోయారు. ఇదే సమయంలో సత్య కుమార్ యాదవ్‌కు పరిటాల అనే బ్రాండ్ తోడు కావడంతో పాటు గెలుపును పరిటాల శ్రీరామ్ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం మరోవైపు బీసీ కార్డు జనాల్లో చొచ్చుకుపోవడంతో ప్రత్యర్థి శిబిరంలో వారి సంతోషం ఆవిరయ్యే పరిస్థితి నెలకొంటోంది. పరిటాల శ్రీరామ్ ముందుండి సత్యకుమార్‌ను గెలిపించడంలో కీలక పాత్ర పోషిస్తుండడంతో ఒక్కసారిగా ధర్మవరం నియోజకవర్గంలో మార్పు

మిగతా 3లో

ఆధిపత్య పోరుతో.. నలిగిపోతున్న నరసింహా

- ఆలయ నిర్వహణలో అడుగడుగునా అవినీతే
- నూతన రథం తయారీ టెండర్లో అవినీతి కిరికిరి .
- స్వామి లడ్డు ప్రసాదం విక్రయాల్లోను చేతి వాటాలు

## అభివృద్ధి శూన్యం..

# ఆదాయం మింగుళ్ళు!



04 పేజీలో

ఉరవకొండ, మేజర్ న్యూస్

అనంతపురం జిల్లాలో సుప్రసిద్ధ ప్రసిద్ధ పుణ్యక్షేత్రల్లో పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారి ఆలయం ఒకటి. అంతటి ఆలయంలో ఆధిపత్య పోరుతో అభివృద్ధి శూన్యం కాగా దీప ధూప నైవేద్యాల నుండి వచ్చే ఆదాయాన్ని సైతం హారతి పళ్లెంలో కర్పూరం వలే ఆదాయాన్ని అడ్డదారుల్లో మింగేస్తున్నారు. ఓ నలుగురు ఇక్కడి దేవాలయ ఆదాయాన్ని వాటాలు వేసుకుని పంచుకొని మరీ మింగుతున్నారని బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

శిఖిలావస్థకు చేరిన పెన్నహోబిలం పురాతన రథం. ( ఫైల్ ఫోటో )







ఎమ్మెల్యే సోదరుడి

# దౌర్జన్యకాండ

## అడ్డూ అదుపు లేకుండా వ్యవహారం

### ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజా రెడ్డి దౌర్జన్య కాండ
### టీడీపీలో చేరిన దళిత ఎంపీటీసీ పై దాడి.. కిడ్నాప్
### ఆ తర్వాత వైసీపీలో కొనసాగుతానన్న ఎంపీటీసీ సంపత్
### ప్రభుత్వ గన్ మెన్ లు, సీఐ సహకారంతో దాడులు
### దళిత మహిళ అని కూడా చూడకుండా దాడి చేసిన వైసీపీ నాయకులు
### గ్రామానికి వెళ్లిన మాజీ మంత్రి పరిటాల సునీత
### సంయమనంతో ఉండాలని సునీత సూచన

**రాప్తాడు, మేజర్ న్యూస్ :** ఎన్నికల వేళ వైసీపీ నాయ కుల దౌర్జన్య కాండ పతాక స్థాయికి చేరుకుంది. ఐదేళ్లపాటు ఇష్టారా జ్యంగా దళితులు, బీసీల పై దాడులకు తెగబడ్డ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు.. ఇప్పుడు ఎన్నికల కోడ్ వచ్చినా వారి

మిగతా 02



# కాంగ్రెస్‌పార్టీని ఆదరించండి...

## హస్తం గుర్తుకు ఓటెయ్యండి

### ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వైయస్ జగన్ అవినీతి, అరాచక, విధ్వంసక ఐదేళ్ల వైకాపా పాలన తో అన్ని వర్గాల ప్రజలు విసిగి వేసారి పోయారని, అవినీతి పాలనకు అంతం పలికి, కాంగ్రెస్ పార్టీని ఆదరించి, హస్తం గుర్తుకు ప్రతి ఒక్కరూ ఓటేయాలని ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని తట్రగల్లు, గంజికుంట గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి ఇండియా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న తొమ్మిది గ్యారెంటీలను ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. కరపత్రాలను పంచుతూ పథకాల వివరాలు ప్రజలకు తెలియజేస్తున్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే విభజన హామీల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రజలకు వివరించారు. వైకాపా ఐదేళ్ల

మిగతా 4లో

## ముగిసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం




**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** శ్రీకృష్ణ దేవరాయ వ్యవసాయ కళాశాల, ఆచార్య ఎన్ జి రంగా వ్యసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ఆలమూరు గ్రామంలో గత వారం రోజులుగా జరుగుతుంది. ఈ శిబిరంలో భాగంగా స్వచ్ఛ భారత్, వన మహోత్సవం, భూసార పరీక్షలు, వైద్య శిబిరం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ముగింపు కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త లు - రైతులు ముఖాముఖి కార్యక్రమం చేయడం జరిగింది. ముందుగా గ్రామస్థులకు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ రవీంద్రనాథ రెడ్డి, గత వారం రోజులుగా విద్యార్థులకు సహాయ సహకారాలు అందించినందుకు గ్రామస్థులకు అభినందనలు తెలియజేశారు. గ్రామస్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను, కళాశాల సిబ్బందిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు. చివరగా విద్యార్థులు భూసార పరీక్షలు నిర్వహించే విధానం, వర్షపు నీటిని నిల్వ చేసే విధానం వివరించి గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ రవీంద్రనాథ రెడ్డి, ఆచార్యులు డాక్టర్ ఎం. రామకృష్ణ, జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ వెంకటేష్, కె. భానురేఖ, జె. సువర్ణ, బోధనా సిబ్బందితో పాటు నాలుగవ సంవత్సర విద్యార్థినీ విధ్యార్థులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి నిత్యసురభి చేయూత



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో మరో పేద కుటుంబానికి చేయూతనందించారు. సోమలదొడ్డి గ్రామ పంచాయతీలో నివాసముం టున్న లక్ష్మీదేవి భర్త రామాంజనేయులు గత 20 రోజుల క్రితం మరణించడంతో పుట్టినిల్లు ఆశ్రమాన్ని సందర్శించి లక్ష్మీదేవి సహాయాన్ని కోరారు. వెంటనే స్పందించిన ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మలమురళి మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి చేతుల మీదుగా ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా 32 రకాల నిత్యవసర వస్తువులు, ఒక బియ్యం ప్యాకెట్‌తో పాటు రూ 3 వేల నగదు అందజే శారు. వీలున్నంతవరకు ప్రతి ఒక్కరు అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలని నిర్మల మురళి కోరారు. ట్రస్ట్ తరఫున అందించిన సాయానికి కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు కాలనీవాసులు నిర్మలమురళికి కృతజ్ఞతలు తెలుపుతూ అభినందిం చారు. కార్యక్రమంలో నాగరాజు, అలివేలు మంగమ్మ, నారాయణమ్మ, కళావతి, కురబలింగన్న, నీలమ్మ, సంగమ్మ, రమాదేవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 35వ వార్డులో 'డోర్ టు డోర్' కార్యక్రమం నిర్వహించిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పట్టణంలోని 35 వార్డులో "డోర్ టు డోర్" కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా వారు వార్డులోని ప్రతి ఇంటికి వెళ్ళి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి మన రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రగతి కోసం, అభివృద్ధి సంక్షేమం కోసం నారా చంద్రబాబు నాయుడును సీఎంగా గుంతకల్లు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాంని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు టీడీపీ, బీజేపీ, జనసేన సీనియర్ నాయకులు, వార్డ్ ఇంచార్జీలు, కౌన్సిలర్లు, ఎక్స్ కౌన్సిలర్లు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోపాలు లేకుండా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి..

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్



గార్లదిన్నె మేజర్ న్యూస్ :గార్లదిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను, కల్లూరు ఆర్ఎస్ లోని జడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సాధారణ ఎన్నికలు - 2024 కోసం ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని కనీస సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శనివారం రాత్రి గార్లదిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను, గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్ఎస్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వెన్నెల శ్రీను, తహసీల్దార్ లోకేశ్వరి, ఎంపిడిఓ వెంకట లక్ష్మి , ఇతర ఎన్నికల అధికారులు, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సోదరుడి దౌర్జన్యకాండ



▸▸ మొదటి పేజీ తరువాయి

అరాచకాలను కొనసాగిస్తున్నారు. వైసీపీలో జరుగుతున్న వ్యవహారాలు, ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల తీరు నచ్చక.. రామగిరి మండలం, పి.ఆర్. కొట్టాల గ్రామానికి చెందిన మాదాపురం ఎంపిటిసి సంపత్ కొన్ని రోజులక్రితం వైసీపీ నుంచి టిడిపిలోకి చేరాడు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో పార్టీలో చేరి.. ఇక నుంచి పార్టీలో చురుగ్గా పని చేస్తానని చెప్పారు. గ్రామంలో దళిత ఎంపీటీసీ పార్టీ మారడాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజా రెడ్డి జీర్ణించుకోలేకపోయారు. ఇవాళ నసనకోట ముత్యాలు అతని గన్ మెన్లు, రాజా రెడ్డి అతని అనుచరులు గ్రామంలోకి 15వాహనాల్లో వెళ్లారు. అక్కడికి వెళ్లి ఎంపీటీసీ సంపత్ తో పాటు అతని కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారు. ప్రభుత్వ గన్ మెన్ల సాయంతో చంపేస్తామంటూ బెదిరించి బలవంతంగా సంపత్ ను వాహనంలోకి ఎక్కించారు. ఇది చూసిన లక్ష్మక్క మరో వ్యక్తి వాహనానికి అడ్డు పడగా.. దళిత మహిళ అని కూడా చూడకుండా జుట్టు ఈడ్చుకుంటూ వెళ్లి కొట్టారు. ఆ తర్వాత అక్కడి నుంచి సంపత్ ను బెదిరించి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వద్దకు తీసుకొని వెళ్లి వైసీపీ కండువా వేయడం జరిగింది. అనంతరం రామగిరి సీఐ సంపత్ ను వారి నుంచి తన వాహనంలోకి ఎక్కించుకొని వచ్చి కొండాపురం దగ్గర సంపత్ ను మళ్లీ రాజారెడ్డి వాహనంలోకి ఎక్కించారు. వాహనంలో వారు బెదిరించి తాను టీడీపీలో చేరిన మాట వాస్తవమేనని.. కానీ అక్కడ ఉండలేకపోతున్నానని తిరిగి వైసీపీలోనే కొనసాగుతానని.. ఇది తన ఇష్టపూర్వకంగానే చెబుతున్నానని చెప్పించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మీరు ఏ పార్టీలో ఉన్నా ఫర్వాలేదు.. సంయనంతో ఉండాలని.. ఎక్కడా గొడవలకు వెళ్లవద్దని సూచించారు. తాను ఎవర్నీ బలవంతంగా పార్టీలోకి చేర్చుకోలేదని.. పార్టీలో ఉండాలా లేదా అన్నది మీ ఇష్టం అన్నారు. అయితే పట్టపగలు జరిగిన ఈ దౌర్జన్యకాండపై స్థానిక టీడీపీ నాయకలు జిల్లా ఎస్పీతో పాటు ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నట్టు చెప్పారు. రాజారెడ్డి, నసనకోట ముత్యాలు వారి గన్ మెన్ల సాయంతో గ్రామంలో దాడులు చేశారని.. దీనిపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

## రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

### కళ్యాణదుర్గం జీవనాడి... బీటీపీ పూర్తి చేసి నీళ్లిస్తాం

### ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో అమిలినేని



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం శనివారం యనకల్లు, కుర్లగుంట, తీటకల్లు, వైఎన్ హల్లి, రాయల దొడ్డి, ముద్దలాపురం, కన్నేపల్లి, గుడిపల్లి, భూడిమేపల్లి, అజయ్ దొడ్డి, చెలిమేపల్లి, వేపులపర్తి గ్రామలలో ఎన్నికల ప్రచారంలో రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం ఇక్కడ సాగు, తాగు నీరు చాలా అవసరం నియోజకవర్గానికి జీవనాడి అయిన బీటీపీ కాలువ తవ్వి పూర్తి చేసి రెండున్నరెళ్లలో సాగు నీరు తీసుకువస్తాం. ఇక్కడి ప్రాంత ప్రజలకు సాగు నీరు ఇస్తే మంచి పంటలు పండిస్తారు, పండ్ల తోటలు, కర్బుజా, కూరగాయలు, టమోటా పండించి అంతర్జాతీయ స్థాయిలో అమ్మకాలు చేస్తారు. అంతే కాకుండా నీళ్లు వస్తే బోర్లు రీఛార్జ్ అవుతాయి కాబట్టి మా ముందున్న లక్ష్యం సాగు, తాగు నీరు ఇవ్వడమే కాకుండా గ్రామాల్లో ఉన్న సమస్యలు తీర్చి మీకు మంచి చేస్తా, గతంలో ప్రజలను ఇబ్బంది పెట్టి భూకబ్జాలు, ఇసుక అక్రమ రవాణా స్కామ్ లు చేసి ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి వెళ్లిపోయారు. కానీ మంచి చేయాలానే ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్తిగా మీ ముందుకు వచ్చానని రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాలంటే టిడిపి నేత చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ బడుగు బలహీనవర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలైన వృద్ధాప్య పెన్షన్ నెలకు 4000 రూపాయలు, ఆర్టీసీ బస్సులు ప్రతి మహి ళకు ఉచిత బస్సు ప్రయాణం నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితమని తల్లికి వందనం ద్వారా ఎంత మంది ఆడబిడ్డలు ఉన్న ఏడాదికి 15 వేల రూపాయలు ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలతో పాటు తదితర అనేక సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి అందిస్తామని ప్రజలకు తెలియజేశారు. ప్రజల తలరాతలు మార్చే ఎన్నికలని ఆలోచించి మంచి నిర్ణయం తీసుకుని టిడిపికి ఓటు వేయాలని 18 ఏళ్లు నిండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలకు ఆడబిడ్డ నిధి 18 వేల రూపాయలు అందజేస్తామన్నారు. అంతేకాకుండా 50 సంవత్సరాలు నిండిన బీసీ వర్గాలకు ప్రతినెల 4 వేల రూపాయలు పెన్షన్ అందజేస్తామని వెల్లడించారు.

రాష్ట్రం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు అయితేనే గాడిన పెట్టగలరని లేని పక్షంలో రాష్ట్ర మరింత అద్వాన పరిస్థితులలోకి వెళ్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారని వీటన్నింటి పరిష్కారం ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థులు అయినా ఎమ్మెల్యే అభ్యర్థి ఆమిలినేని సురేంద్రబాబు అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ ఆ శీర్వదించండి. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, బ్రహ్మసముద్రం మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొనారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నోహెూ బిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి పల్లకీ సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ సమేత స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి తదుపరి బాజా భజంత్రీల నడుమ శ్రీవారిని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం స్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్ధం ఆలయ ముఖమండపంలో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు సమస్త భక్తజనం పాల్గొనారు.

## ఉరవకొండలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ

### తెదేపాలో చేరిన వైకాపా పంచాయతీ సభ్యులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉరవ కొండ మేజర్ పంచాయతీ గౌరవ సభ్యులు తమ పార్టీని వీడి తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. శనివారం ఎమ్మెల్యే పయ్యా వుల కేశవ్ తన స్వగృహం పెద్ద కౌకుంట్లలో వార్డు సభ్యులను పార్టీలోకి సాదరం గా ఆహ్వానం పలికారు. వార్డు సభ్యురాలు బోయ పద్మావతి, వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, వేల్పుల వాసుదేవుడు, వైకాపా సీనియర్ నాయకులు బోయ శ్రీని వాసులును ఆయన పార్టీ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజక వర్గ పార్టీ నేతల అనుచిత చర్యలతో ఇమడ లేక వైకాపాను వీడుతున్నట్లు వార్డు సభ్యులు తెలిపారు.

## ఎన్డీఏ కూటమిని ఆదరించండి : గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంతకల్లు



నియోజకవర్గం కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం గుంత కల్లు పట్టణం 11వ వార్డు నందు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డులో తిరుగుతూ గుమ్మనూరు జయరాం వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తు పైన ఓటు వేసి ఎన్డిఏ కూటమిని ఆదరించండి అని, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని కోరడం జరిగింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని నిత్యవసర ధరలు కూడా తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం, మూడు గ్యాస్ సిలిండర్లు సంవత్సరానికి, తల్లికి వందనం పేరుతో ప్రతి సంవత్సరం 15000 ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఇస్తారని కాబట్టి తప్పకుండా వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తు పైన ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసి గుమ్మనూరు జయరాంను ఎమ్మెల్యేగా, అంబికా లక్ష్మీనారాయణను ఎంపిగా గెలిపించాలని వార్డు ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీ మైనార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండి ఆపదలో ఉన్న వారిని కాపాడాలి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం శాఖ,



ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రగతి పథం యూత్ అసోసియేన్ ఆధ్వర్యంలో స్ స్థానిక రెడ్ క్రాస్ కార్యాలయం నందు ఉమ్మడి అనంతపురం జిల్లా యువతకు ప్రథమ చికిత్స పై 3 రోజుల శిక్షణా శిబిరాన్ని శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి మోహన్ , ట్రైనర్ డాక్టర్ కృష్ణవేణి పాల్గొని రెడ్ క్రాస్ సొసైటి వ్యవస్థాపకులు హెన్రీ డునాండ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా చాలా ఎక్కువ మొత్తంలో ప్రజలు ప్రమాదాలు బారిన పడుతు న్నారు. వారికి సకాలంలో వైద్యం అందక ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారు. కావున ప్రతి ఒక్కరూ ప్రథమ శిక్షణ పొంది మీరు అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత మీపై ఉంది అని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత కలంలో వయసు తో సంబంధం లేకుండా ప్రజలు గుండెజబ్బుల బారిన పడుతున్నారు కావున మీ చుట్టూ ప్రక్కల వారికి అనుకోకుండా ఇలాంటి ప్రమాదం బారిన పడినప్పుడు వారిని ప్రాథమ చికిత్స చేసి ప్రాణాలను కాపాడాలని అందుకే ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ ను సద్వినియోగం చేసుకొని మీరు మీ చుట్టూ ప్రక్కల ఉన్న వారికి వీటి గురించి అవగాహన కల్పించాలి అని పేర్కొన్నారు. కార్యదర్శి మోహన్ కృష్ణ పాల్గొన్న వారికి శిక్షణ ఇస్తూ ప్రతి ఒకరు ప్రథమ చికిత్స పై శిక్షణ పొందాలి అని యువతీ యువకులకు ఆపద సమయంలో ఎలా ప్రాణాలు కాపాడాలనే విషయాలను ప్రయోగాత్మకంగా చూపించారు. కార్యక్రమంలో ట్రైనర్ డాక్టర్ కృష్ణవేణి,ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి నందిత, అలేఖ్య , షేక్ చాందిని, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు శేషాద్రి, శీను రెడ్ క్రాస్ వాలంటీర్లు ముత్యాలమ్మ , కీర్తి , సాకే రాజా తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిటిడి మెంబర్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప పరిధిలోని బెలుగుప్ప తాండ గ్రామంలో



సర్పంచ్ సాలిబాయిని టిటిడి బోర్డు మెంబర్ అశ్వత్థామ నాయక్ మరియు జీవీఎస్ఎస్ శివ నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగ్యా నాయక్, రామాంజనేయులు నాయక్, తిప్పు నాయక్, ఆనంద నాయక్, రాము నాయక్, గోవింద నాయక్ వెంకటేష్ నాయక్ బొద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సై అంటే సై..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

మొదలైంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వెనుకబడిన వర్గాలకు చెందిన సత్యకుమార్ తనకున్న ఆర్థిక వనరులకు తోడు ఢిల్లీ స్థాయిలో మంచి సంబంధాలు ఉండడం పరిటాల శ్రీరామ్ అంగ బలం తోడు కావడంతో ఆయన జెట్ స్పీడ్‌తో ముందు కెళ్తుండగా ప్రత్యర్థి శిబిరంలో వణుకు మొదలైంది. మొదట్లో తేలిగ్గా తీసుకున్న వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ఇప్పుడు ముచ్చెమటలు పడుతున్నాయి. ప్రత్యర్థి పార్టీ జనంలో దూసుకుపోతున్న తీరు ఆయన సతీమణి త్రివేణి, ఆయన కూతురు కూడా తమదైన శైలిలో తమ వాక్పటిమతో ఓటర్లను ఆకర్షించడంలో వారి ప్రచారం అత్యద్భుతంగా సాగుతోంది. ఏదో అనుకుంటే ఎందుకిలా తలకిందులవుతోందంటూ అధికార పార్టీ నాయకులకు మింగుడు పడని పరిస్థితి ఏర్పడింది. ఇదే సమయంలో బీసీ కుల కార్డు నియోజకవర్గంలో దూసుకు పోతుండడంతో వైసీపీ శిబిరంలో ఆందోళన మొదలైంది. ప్రజలు కూడా మార్పును కోరుకోండడంతో ప్రత్యర్థి శిబిరంలో కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇది ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలో ఎవరు ఊహించని పరిణామమే అని చెప్పవచ్చు.

### ధర్మవరంలో బీసీ ఓటర్లే న్యాయ నిర్ణేతలు

ధర్మవరం నియోజకవర్గంలో బీసీ ఓటర్లే అభ్యర్థి గెలుపులో కీలక పాత్ర పోషిస్తుంటారు. ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలో 1,45000 మంది ఓటర్లు బీసీ వర్గానికి చెందిన వారు ఉన్నారు. వీరందరూ తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి అండగా నిలుస్తూ వారి గెలుపులో కీలక పాత్ర పోషిస్తుంటారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అలయన్స్ లో భాగంగా బిజెపికి టికెట్ కేటాయించారు. వీరంతా తెలుగుదేశం అధినాయకత్వం బాటలోనే నడుస్తూ సంపూర్ణ మద్దతు నిస్తుంటారు. ప్రస్తుతం కూడా అదే జరుగుతోంది. బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ బయట నుంచి వచ్చిన వ్యక్తి అయినప్పటికీ బీసీ వర్గానికి చెందిన వాడు కావడంతో మొదటిసారిగా ఆర్థికంగా ముందుంటున్న సత్యకుమార్ కు పరిటాల రూపంలో అంగ బలం తోడవడంతో ఇక్కడ బీసీల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. దీంతో ఎలాగైనా బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలని అన్ని పార్టీలకు చెందిన బీసీలంతా ఏకతాటిపైకి వస్తుండడంతో ఇక్కడ రాజకీయం ఒక్కసారిగా తారు మారైపోతోంది. మొదట్లో తన గెలుపును సునాయసంగా భావించిన కేతిరెడ్డికి సత్య కుమార్ రూపంలో ముచ్చెమటలు పడుతుండడం ఆ శిబిరంలో తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. సత్యకుమార్‌ని గెలిపిస్తే తనకున్న పలుకుబడితో అటు ఢిల్లీలోనూ ఇటు రాష్ట్రంలోనూ అభివృద్ధి పథకాలకు డోకా ఉండదన్న నమ్మకం ప్రజల్లో రోజురోజుకు పెరగడం కూడా వైసీపీ శిబిరానికి కోలుకోలేని దెబ్బ తగులుతోంది.

### ఏకమవుతున్న చేనేతలు..

గతంలో ఎన్నడూ లేని విధంగా చేనేతలంతా ఏకమవుతూ సత్యకుమార్‌ని బలపరచడం ఆయన గెలుపుకు తొలిమెట్టుగా మారింది. 50 సంవత్సరాల తర్వాత ధర్మవరానికి బీసీ కులానికి చెందిన ఓ మగాడు వచ్చారంటూ చేనేత పరిశ్రమలో చర్చకు దారి తీయడం ఊహించని పరిణామానికి ఇదో నిదర్శనం. ఈసారి బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్యేగా చూడాలని చేనేతలు బహిరంగంగా ముందుకు వచ్చి తమ మద్దతును ప్రకటిస్తున్నారు.

### ఎన్ డి ఏ ఉమ్మడి అభ్యర్థికి కలిసి వస్తున్న మద్దతు..

ఉమ్మడి ఎన్ డి ఏ బిజెపి అభ్యర్థి సత్తి కుమార్ యాదవ్ కు అన్ని వర్గాల అన్ని పార్టీల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుండడం ఆ శిబిరంలో ఆనందోత్సవాలు వ్యక్త మవుతున్నాయి. ఎన్డీఏలో భాగస్వాములుగా ఉన్న తెలుగుదేశం జనసేన పార్టీల సంపూర్ణ మద్దతు లభించడం వివిధ కుల సంఘాలు, ప్రధానంగా యువత మహిళలు సైతం ముందుకు వచ్చి సత్యకుమార్‌కి అండగా నిలుస్తుండడంతో ఆయన గెలుపు నల్లేరు మీద నడకేనంటూ బాహాటంగా ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ప్రత్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వలసల పరంపర రోజురోజుకు పెరుగుతుండడంతో ఆ శిబిరానికి కోలుకోలేని దెబ్బ తగులుతోంది. ఆ పార్టీ సామాజిక వర్గానికి చెందిన వారు సైతం ఆ ప్రజా ప్రతినిధి తీరుకు రామ్ రామ్ అంటూ ప్రత్యర్థి శిబిరంలో చేరుకుంటున్నారు. దీంతో అన్ని వర్గాల నుంచి మద్దతు పెరుగుతునడంతో ఎన్ డి ఏ భాగస్వామ్య పక్షాలలో ఆనందం వెల్లి విరుస్తోంది.

### వైసీపీలో రగులుతున్న అసంతృప్తి స్వరాలు..

ధర్మవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఆ ప్రజా ప్రతినిధి తీరుపై ఇప్పుడు ఒక్కొక్కరు ధిక్కారస్వరాన్ని వినిపిస్తున్నారు. అధికార పార్టీలో ఉన్నప్పుడు తనకు జరిగిన అన్యాయంపై ప్రశ్నిస్తే ఎటువంటి ఇబ్బందులు పడాల్సి వస్తుందోనని ఎదురుచూస్తున్న ఆ వర్గంలోని అసంతృప్తులకు ఒకసారిగా వారికి బీసీ బాణం తోడైంది. దీంతో శిబిరం నుంచి ఒక్కొక్కరు బయటకు వస్తూ తమకు జరిగిన అన్యాయాన్ని ఆక్రోశాన్ని వెళ్ళబోసుకుంటున్నారు. ఇన్నాళ్లు ఆ పార్టీలో బానిసల్లా బతికామని ఇక అవసరం, మా కుండదంటూ ఆ పార్టీకి గుడ్ బై చెప్పి అటు బిజెపి ఇటు టిడిపి పార్టీలో చేరుతున్న వారి సంఖ్య భారీగా పెరగడం ఎన్ డి ఏ కు కలిసి వచ్చిన అంశంగా మారింది.

# రాప్తాడులో వైసీపీ ఖాళీ అవుతోంది

## రాప్తాడులో టిడిపి జెండా ఎగరేస్తాం

### తెలుగుదేశం పార్టీలోకి ఆగని వలసలు.. వైసీపీలో ఆందోళన

### పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల నుంచి చేరికలు

### వైసిపి వారే ప్రకాష్ రెడ్డిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్న సునీత, శ్రీరామ్





**రాప్తాడు, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు ఆగడం లేదు. ప్రతిరోజు వివిధ గ్రామాల నుంచి నాయకులు స్వచ్ఛందంగా తరలివచ్చి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. తాజాగా కనగానపల్లి మండలం కోనాపురం, చెన్నే కొత్తపల్లి, కనుముక్కల, ముష్టికోవెల, ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామాలకు చెందిన వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ వీరికి కండువాలు వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో గతంలో వైసిపికి పనిచేసి చాలా తప్పు చేశామని.. ఆ తప్పు తెలుసుకుని ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. మరోవైపు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డిని ఎవరైతే గెలిపించారో.. వారే ఇప్పుడు ఆయన ఓటమి కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఇదంతా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు చేతులారా చేసుకున్న పాపం అని అన్నారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి... కనగానపల్లి మండలం, కోనాపురం గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు గవ్వల నాగేంద్ర, వడ్డే విజయ్, వడ్డే గోవిందు, మ్యాసే గోపాల్, భోగినేపల్లి సుబ్రహ్మణ్యం, చాకలి ముత్యాలు తదితరులు పరిటాల శ్రీరామ్ గారి సమక్షంలో పార్టీలో చేరారు. చెన్నేకొత్తపల్లి మండలకేంద్రానికి చెందిన వైకాపా కార్యకర్తలైన బొగ్గు రామకృష్ణ, బొగ్గు నరేష్, బొగ్గు హరి, బొగ్గు బొమ్మన్న, మల్లెపూల చంద్రశేఖర్, ఏ.శివ, ఏ.సుజాత, మజ్జిగ కుమార్ మరియు కనుముక్కల గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలైన మంత్రి నాగార్జున, తలారి రమేష్, తలారి సన్నప్పయ్య, బెస్త గంగాద్రి, శ్రీరాములు, వడ్డే చంద్ర, ఎం. శ్రీనివాసులు మరియు ముష్టికోవెల గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలైన బోడెమ్మగారి గోపాల్, బోడెమ్మగారి శివగంగప్ప, కమ్మర బాబు, సూరమ్మగారి అనిల్ కుమార్, శివకుమార్, చిన్నికృష్ణ, గంగాధర్, లింగమయ్య, శ్రీరాములు మరియు ఆత్మకూరు మండలకేంద్రానికి చెందిన గొల్ల కృష్ణ మరియు రాప్తాడు నియోజకవర్గ కేంద్రానికి చెందిన వైకాపా కార్యకర్తలైన మాధవయ్య, తిరుపాల్, పెద్ద వెంకటేష్, పెద్ద మాధవయ్య ముత్యాలు, ముత్యాలు, సాకే నరేంద్ర, శీనా, మందల నరేంద్ర, ఆనంద్ మరియు కనగానపల్లి మండలకేంద్రానికి చెందిన వైకాపా కార్యకర్తలైన స్టోర్ డీలర్ సాకే శ్రీరాములు, మందల ముత్యాలప్ప, అంకే వెంకయ్య, వడ్డే రామాంజనేయులు, వడ్డే పెద్దన్న, మరియు అనంతపురం రూరల్ మండలం, ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన రాగే రామకృష్ణ, రాగే గోపాల్, రాగే సూర్యనారాయణ, రాగే యశ్వంత్ తదితరులు తదితరులు పరిటాల సునీతమ్మ సమక్షంలో పార్టీలో చేరారు.

## కృష్ణాపురంలో బాబు షూరిటీ

# భవిష్యత్తు గ్యారెంటీ

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని కృష్ణాపురం లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి శనివార%శీ% పర్యటించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నాయకులతో కలసి



కృష్ణాపురం రోడ్డు నందు పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి, బిజెపి, జనసేన కూటమి పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, టిడిపి, జనసేన, బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు జెసి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ఆదరించండి...

▸▸ మొదటి పేజీ తరువాయి



పాలనలో పెట్రోల్, డీజిల్, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్ సంక్షేమం పేరుతో ఒక చేత్తో వంద అందించి, మరో చేత్తో రూ.వెయ్యి దోచేస్తున్నట్లు విమర్శించారు. ప్రస్తుత ఎన్నికల్లో అరాచక వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిని ఆదరించి, హస్తం గుర్తుకు తమ తమ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తనయుడు వై. అవినాష్ రెడ్డి తనదైన శైలిలో గ్రామాల్లో విస్తృత ప్రచారం తో ముందుకు సాగుతున్నారు. శనివారం ఉరవకొండ మండలం వ్యాసాపురం గ్రామంలో ఇంటింటిని సందర్శించి హస్తము గుర్తుకు ఓటు వేయాలని వై. అవినాష్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏపీ యూత్ కాంగ్రెస్ ప్రతినిధి పోసా రాము, డిసిసి ఉపాధ్యక్షులు వడ్ల ఆంజనేయులు, కూడేరు పార్టీ మండల కన్వీనర్ నారాయణ స్వామి యాదవ్, వజ్రకరూరు మండల కన్వీనర్ శ్రీకాంత్ వర్మ, హొూతూరు లింగన్న సిపిఎం మండల కార్యదర్శి విరుపాక్షి పాల్గొన్నారు.

# నేడు సీఎం జగన్ తాడిపత్రి పర్యటన..

### డిఐజి అమ్మిరెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు...

### హెలిపాడ్ పరిశీలన... సభాస్థలి సందర్శన

### కిందిస్థాయి సిబ్బందికి పలు సూచనలు ఆదేశాలు



**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తాడిపత్రి లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్ భద్రతలో భాగంగా అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం అయిన తాడిపత్రి పట్టణానికి చేరుకొని సాయంత్రం హెలిపాడ్ ని పరిశీలించారు. అలాగే రెండు కిలోమీటర్ల పొడవున రోడ్ షో మార్గాన్ని, తాడిపత్రి పోలీస్ స్టేషన్ సర్కిల్లో సభ స్థలాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్ల గురించి సిబ్బందిని ఆరాదీశారు. భద్రతలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. బస్సు పైనుంచి సీఎం జగన్ ప్రసంగించనుండడంతో పోలీస్ సిబ్బంది ఏవిధంగా బందోబస్తు నిర్వహించారు ఆయన పలు సలహాలు సూచనలు చేశారు. ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి డిఐజి అమ్మిరెడ్డి ఆదేశించారు.

# యువకుడి పై విచక్షణా రహితంగా దాడి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని పాతూరు కూరగాయల మార్కెట్ వద్ద నగరానికి చెందిన నాగేంద్ర అనే యువకుడిపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఒక్కసారిగా వారి కారుతో తన ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొని తనపై కట్టెలు రాట్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





# ప్రజా నాయకుడు హిరాపురం ఫయాజ్..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇచ్చిన స్పష్టమైన హామీ ఎప్పుడు అమలు చేస్తారో అని ఫయాజ్ అభిమానులు ఎదురుచూస్తున్నారు. నేడు జగన్ పర్యటన నేపథ్యంలో వారిలో మరిన్ని ఆశలు నెలకొన్నాయి. జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గంలో అత్యంత కీలకమైన వ్యక్తిగా ఫయాజ్ నిలిచారు. పేదలకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా నిలబడడమే ఆయన నైజం. నమ్ముకున్న రాజకీయ పార్టీ కోసం ఎంతవరకైనా ఎందాకైనా వెళ్లి తన వంతు కృషి చేయడం ఆయన అభిమతం. నమ్ముకున్న రాజకీయ నాయకుడి కోసం పేదలకు అండగా నిలబడడం కోసమే ఆయన రాజకీయాలలోకి వచ్చి పేదలకు అండగా నిలుస్తున్నారు. పేదలు తన గడప తొక్కితే వారికి అండగా నిలిచి వారి బాధల్లో తాను భాగస్వామ్యుడుగా, వారి సంతోష క్షణాల్లో కుటుంబ సభ్యుడిగా మెలిగిపోతుంటాడు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బలమైన నాయకుడి ద్వారా వివిధ పదవుల కోసం ఆయనను సంప్రదించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఎలాంటి పదవి నైనా సునాయాసంగా అధిరోహించగల ధీశాలి అతను. జిల్లాలో అత్యంత సంపన్నులు మైనార్టీ వర్గానికి చెందిన అనేకమంది ఉన్నప్పటికీ ఆయనలా పేదలను ఆదుకున్న వారు లేరు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నుంచి స్పష్టమైన హామీ వచ్చినప్పటికీ కొన్ని శక్తులు ఆయనను పైకి ఎదగనీయకుండా తమ వ్యవహారాలను కొనసాగిస్తున్నాయి. నమ్మిన నాయకుడి కోసం పనిచేస్తున్న ఫయాజ్‌కు మంచి అవకాశం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది.





### రూ.కోట్ల విలువైన స్థలాన్ని పేదలకు పంచాడు

రాజకీయ నాయకుడిగా ఎదిగిన తరువాత పేదల భూములను లాక్కున్న సంఘటనలు ఎన్నో చూస్తుంటాం. కానీ తన రూ.కోట్ల విలువ చేసే సొంత భూమిని పేదలకు పంచి తన దాతృత్వ గుణాన్ని చాటుకున్నారు ఫయాజ్. తాడిపత్రి ప్రాంతంలో చుట్టూ పరిశ్రమలు కార్మాగారాలు రూ. కోట్ల విలువ చేసే భూములు ఎటు చూసినా భూమికి విలువ ఆకాశాన్ని అంటుకుంటుంది. అలాంటి ప్రాంతంలో తనను నమ్ముకున్న వారికి ఇంటి స్థలాలను కేటాయించి శభాష్ అనిపించుకున్నారు. మానవతవాది.. దాతృత్వానికి ప్రతీక.. నాయకత్వ లక్షణాలతో ప్రజాభిమానాన్ని పొందిన ఫయాజ్ సేవలను వైసిపి ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటుందనేది వేచిచూడాలి.

# అభివృద్ధి శూన్యం.. ఆదాయం మింగుళ్ళు

▸▸ మొదటి పేజీ తరువాయి





గత ఏడాది పెన్నహొూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో కుప్పకూలిన బ్రహ్మరథం.

క్షేత్రంలో నిత్యం చోటు చేసుకుంటున్న అవినీతి చర్యలతో ఆలయ ప్రధాన అర్చకులకు, ఆలయ కార్యనిర్వాహణ అధికారికి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. దీంతో ఆలయ పాలన అస్తవ్యస్తంగా తయారయిందన్న ఆరోపణలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. స్వామి దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులు వారికి అవసరమైన కనీస సదుపాయాలు అందడం లేదని పెదవి విరుస్తున్నారు.

### వివరాల్లోకి వెళితే..

స్వామివారి నూతన రథం తయారీ టెండరులో చోటు చేసుకున్న అవకతవకలు ప్రధాన అర్చకులకు రుచించడం లేదు. నూతన బ్రహ్మరథం తయారీ ఖర్చు రెండింతలు పెంచి రూ.కోటి నిధులు స్వాహా చేసేందుకు టెండర్ దారుతో కుమ్మక్కై ఆలయ కార్యనిర్వాహణాధికారి చేసిన ప్రయత్నాలు ఇటీవల కాలంలో పత్రికల ద్వారా బహిర్గతం కావడంతో ఎన్నడూ లేని అపకీర్తిని ఆలయం మూటగట్టుకుందని ప్రధాన అర్చకులు ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తోంది.

### అనుభవం లేని వ్యక్తికి నూతన రథపు టెండర్?



నూతన రథం నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ( 2.30 కోట్లు ) ఇటీవల ఆవిష్కరించిన దృశ్యం.

పవిత్రమైన ఈ ఆలయ ప్రాంతంలో అభివృద్ధిని విస్మరించి పై పైన వచ్చే కక్కుర్తి సొమ్ము కోసం ఓ ఇద్దరు ఉన్నత పాలకులు, స్థానిక ఓ కీలక అధికారి అవినీతికి తోడు అందించారని తెలిసింది. అక్రమ సంపాదనే లక్ష్యంగా స్వామివారి సొమ్మే స్వాహా కనీస అనుభవం లేని గుత్తేదారుకు నూతన రథం తయారీ టెండర్ దక్కించుకోవడం తో నిర్ణీత కాల వ్యవధిలో నూతన బ్రహ్మరథం తయారీ సాధ్యమా అన్న అనుమానాలు ఒకవైపు వ్యక్తమవుతుంటే.. మరోవైపు రథం తయారీకి విరాళాలు సమర్పించిన భక్తులు, దాతలు ఎన్నో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం జరిగే ప్రతి అభివృద్ధి పని వారికి ఉపయుక్తంగా లేకపోవడంతో, ఆలయ అధికారి సదరు గుత్తేదారుతో కుమ్మక్కై అందిన కాటికి తమ జేబులు నింపుకోవడంలో నిమగ్నమైనట్లు తేటతెల్లమవుతోంది. దేవదాయ శాఖ అధికారులు ఆలయ నిధులను అడ్డదారుల్లో బొక్కేస్తుంటే భక్తులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు భక్తుల పేరుతో రూ, 8 లక్షల ఆలయ నిధులు ఖర్చు చేసి గతంలో నిర్మించిన బయో టాయిలెట్స్ ఎందుకు పనికి రాకుండా నిరుపయోగంగా దర్శనమివ్వడమే వారి అవినీతి తంతుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఆలయంలో స్వామివారి లడ్డు ప్రసాదం విక్రయాల్లో భారీ అవినీతి చోటు చేసుకున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ అధికారి పట్ల భక్తులు, దాతలు పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వ్యక్తం చేస్తున్న జిల్లా దేవదాయ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని, కనీస పర్యవేక్షణ లేకపోవడంతో ఇక్కడ జరిగే అవినీతి తంతులో ఆ ఉన్నత అధికారి వాటా ఎంతో అన్న అనుమానాల పట్ల భక్తజనం బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి దేవదాయ శాఖ అధికారులు క్షేత్రంలో జరిగే అవినీతి తంతుపై సత్వర విచారణ జరిపి, నిజా నిజాలు నిగ్గు తేల్చి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని యావన్మంది భక్తాదులు కోరుతున్నారు.

### అడుగడుగునా అవినీతి అనుమానాలే?

నూతన రథం తయారీ ఖర్చు రెండింతలు పెంచిన కుట్ర కోణంలో వాస్తవ మెంత? విచారణ జరిపి నిజా నిజాలు నిగ్గు తేల్చాల్సిన ఉన్నతాధికారులు మౌనం ఎందుకు. కనీస అనుభవం లేని గుత్తేదారుకు టెండర్ దక్కడం లో మర్మమేమిటి?. కంటి తుడుపు వివరణతో అవినీతి తంతు మూసేసే ప్రయత్నం అంటూ వస్తున్న ఆరోపణలో వాస్తవం ఎంత? నూతన బ్రహ్మరథం టెండర్ పనులు రూ.2.30 కోట్లకు ఖరారైన వాస్తవాన్ని కరపత్రాల్లో ప్రకటించింది నిజం కాదా?స్వామివారి నూతన రథం నిర్మాణ ప్రారంభోత్సవ శిలాఫలకంపై అక్షరాల రూ 2.30 కోట్లు నిధులు ఖర్చు చేస్తున్నట్లు కనపరచడం అవినీతి కి నిలువెత్తు నిదర్శనం కాదా?





## గౌరవ డాక్టరేట్ అందుకున్న మణికంఠ

అనంతపురం, మేజర్ న్యూస్: భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఢిల్లీ ఆమోదించిన గుర్తింపు పొందిన సంస్థ నుండి బి మణికంఠ గౌతమ్ గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. శనివారం సాయంత్రం ఢిల్లీలో హెచ్డి ఏసి అఫ్ ఇండియా వారు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అంజనీకుమార్.. డబ్ల్యూహెచ్ ఆర్ పి సి ఎండి, హర్యానా ఎస్పీ నేహారతి, విశ్రాంతి ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ యోగేందర్ సింగ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. సమాజ అభివృద్ధి కోసం రూపొందించిన సాంకేతిక పరివర్తనపైన, ఎథికల్ హ్యాకింగ్ కేర్ ద్వారా ఎంతోమందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇంజనీరింగ్ చదువుతున్నటువంటి విద్యార్థులకు అధునాతనమైన శిక్షణ ఇవ్వడమే కాకుండా వారిచేత ఆవిష్కరణ పద్ధతులను కూడా చేయించారు. వ్యాపారస్తులకు పేద సంస్థల వాళ్లకు, డాక్టర్లకు పోలీసులకు అదునార్ధమైన యాప్స్ ను తయారు చేసి ఇవ్వడం జరిగింది. సాంకేతిక పద్ధతి ద్వారా ప్రజలకు పోలీసులు మధ్య సమన్వయాన్ని ఏర్పాటు చేసే ఆప్స్ ను తయారు చేయడం, ఇలా ఎన్నో సాంకేతిక పరివర్తనాలకు చెందినటువంటి వాటిని తయారు చేసిన నేపథ్యంలో మణికంఠకు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేశారు. దీనితోపాటు ప్రపంచ మానవ హక్కుల సంఘము సభ్యునిగా కూడా ఎంపిక చేయడం జరిగింది. సమాజంలో నూతన పరివర్తన సాంకేతిక జ్ఞానంతో సమాజంలో మరిన్ని ఆవిష్కరణలు చేయడం జరుగుతుందని మణికంఠ పేర్కొన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డి కి ఘన స్వాగతం

**- మైనార్టీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కదిలి రావాలి -హిరాపురం ఫయాజ్ భాష**



తాడిపత్రి మేజర్ న్యూస్: సీఎం జగన్మోహన్ రెడ్డి నేడు తాడపత్రి పట్టణానికి వస్తున్న సందర్భంగా ఆయన కి ఘన స్వాగతం పలకడానికి మైనార్టీ సోదరులు వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున కదిలి రావాలి అని పర్యటన విజయవంతం చేయాలని హిరాపురం ఫయాజ్ భాష పిలుపునిచ్చారు.సీఎం జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనారిటీల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. దేశంలోని ఒకేసారి ముస్లిం మైనారిటీ సోదరులకు 12 కార్పొరేషన్ చైర్మన్లుగా ఇచ్చిన ఘనత మన జగనన్నది అన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీల అభివృద్ధికి తోడ్పడలేదన్నారు. అలాగే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మైనారిటీలంతా వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా నిలుస్తామన్నారు.

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిపి వివిఎస్.పురుషోత్తం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : బాగేపల్లి టోల్ ప్లాజా దగ్గర రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా చిలమత్తూర్ ఎంపీపీ వియస్ పురుషోత్తం రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ వివిఎస్ పురుషోత్తం రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుష్పగుచ్చం అందజేశారు.

## జిల్లా సరిహద్దు ప్రాంతాల్లోని నాటు సారా స్థావరాలపై దాడులు

**- 2,300 లీటర్ల బెల్లం ఊట.. 70 లీటర్ల నాటు సారా స్వాధీనం... మొత్తం 5 కేసుల నమోదు**

**అనంతపురం క్రైం,మేజర్ న్యూస్ :** అనంతపురం, కర్నూలు జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో ఇరు జిల్లాల సెబ్ విభాగం పోలీసులు ఈరోజు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. ఇరు జిల్లాల ఎస్పీల ఆదేశాలతో జిల్లాల సరిహద్దు ప్రాంతాల సెబ్ విభాగాల అధికారులు, సిబ్బంది సంయుక్తంగా దాడులు చేశారు. గుత్తి, తుగ్గిలి మండలాల పరిధిలోని ఊటకల్లు, బసినేపల్లి తాండా, రొళ్లపాడు, యల్లమ్మగుట్ట తాండాల పరిసర ప్రాంతాలలో నాటు సారా స్థావరాల కోసం జల్లెడ పట్టారు. ఇరు జిల్లాల సరిహద్దుల్లోని నాటు సారా తయారీ స్థావరాలపై రైడ్ చేసి 2,300 లీటర్ల బెల్లం ఊట, 10 లీటర్ల నాటు సారా ధ్వంసం చేసి 70 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. ఇరు జిల్లాల సెబ్ అధికారులు మొత్తం 5 కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో అనంతపురం, కర్నూలు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్లు మంగు శ్రీరాం, వినోద్ కుమార్ , గుత్తి, పత్తికొండ సెబ్ సి.ఐ లు శివసాగర్, స్వర్ణలత పాల్గొన్నారు.





# దేశ ఆర్థిక తిరోగమనానికి ప్రధాని మోడీనే ప్రధాన కారణం

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శ**

**- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వి. మల్లికార్జున**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** భారతదేశ ఆర్థిక తిరోగమన వైపు గత పది సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ తీసుకుపోవడానికి ప్రధాన కారకులైనారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. శనివారం ఇండియా కూటమి సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ అనంత నగరంలో రెండో రోజు రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ రోడ్ షో పలు సమావేశాలకు రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వనరులను తమ అనుచరులకు దారాదత్తం చేసి దేశాన్ని ఆర్థిక ప్రమాదంలోకి నెట్టిన దౌర్భాగ్యులను ప్రజలు ఓటు ద్వారా ఓడించి దేశాన్ని కాపాడాలని, అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడానికి మతోన్మాదులు పన్నాగం పన్నుతున్న వారిని ప్రజలు గుర్తించాలని, ఇలాంటి పాలకుల నుండి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలు తీసుకోవాలని రామకృష్ణ కోరారు. తిరిగి మోడీ ప్రధాని అయితే సెక్యులరిజంకు, రాజ్యాంగానికి జరిగే ప్రమాదాన్ని ప్రజలు పసిగట్టి ఓటుని ఆయిదంగా మార్చుకొని ఓడించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ లో ఇద్దరు మహావీరులైన చంద్రబాబు, జగన్ లు నరేంద్ర మోడీకి వత్తాసు పలుకుతూ ఏక సూత్ర ప్రణాళికను అమలు చేస్తున్నారని రామకృష్ణ ఆరోపించారు. అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు స్వేచ్ఛగా వున్నారని ప్రధాని మత చిచ్చులు నెలకొల్పే వాటికి పాల్పడు తున్నవారికే బాబు, జగన్ బహాటంగా మద్దతు ప్రకటించడం సిగ్గుచేటన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్ మాట్లాడు తూ అభివృద్ధి నిరోధకులుగా మారిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ రోడ్ షో కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి ప్రధాన నాయకత్వం వహించారు. రోడ్ షోలో ఇండియా కూటమి అభ్యర్థులు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వి. మల్లికార్జున, సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి సి. జాఫర్, అనంతపురం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎన్. శ్రీరాములు, బి. రమణయ్య, బి. కేశవరెడ్డి,టి.నారాయణస్వామి, సి.లింగమయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్, సత్య సాయి జిల్లా సిపిఐ నాయకులు ఏ. కాటమయ్య, దాదా పీరా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్. రమణయ్య, కుళాయి స్వామి, ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# అమలుకు సాధ్యమయ్యే హామీలే జగనన్న ప్రకటన

**- వైసిపి మేనిఫెస్టో విడుదలపై మీడియాతో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్**



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ఇచ్చిన మాటకు కట్టుబడి 99 శాతం హామీలను నెరవేర్చి అమలకు సాధ్య మయ్యే హామీలనే సీఎం జగనన్న ప్రకటన చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రజలకు మరిం త మేలు చేకూర్చే విధంగా మేనిఫెస్టోను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపు తున్నానని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ అహ్మద్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాపునేస్తం, ఈవీసీ నేస్తం, వైయస్సార్ చేయూత వంటి పథకాలతో మహిళలకు రెండింతలకు పైగా లబ్ది చేకూరే విధంగా మేనిఫెస్టోను విడుదల చేసిన జగనన్నకు కృత జ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని విద్యా ర్థుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే విధంగా మేనిఫెస్టో రూపకల్పన చేసిన ఘనత జగన న్నకు దక్కుతుం దన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి మేనిఫెస్టోని మాయం చేసిన చంద్రబాబులాగా కాకుండా చేయ గలిగింది మాత్రమే చెప్పి చేసి చూపించిన జగనన్నను రాష్ట్ర ప్రజలు ఆమోదిం చాలని కోరారు. రాష్ట్రంలో చదువు కోలేక ఆత్మహత్యలు చేసుకున్న విద్యా ర్థులు, అన్ని అర్హతలు ఉండి పెన్షన్ అందు కోలేని అవతాతలతో పాటు రాజకీయ నాయకుల స్వార్థాలకు బలైపోయిన వారం దరికీ నవరత్నాల ద్వారా పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కు తుందని తెలిపారు. బటన్ నొక్కిన వెంటనే లబ్ధిదారులు ఖాతాలో డబ్బులు జమ చేసిన ఘనత మా నాయ కుడు జగనన్నకు దక్కితే ఎన్నికల ముందు డ్వాక్రా మహిళలకు చెక్కులు ఇచ్చి మోసం చేసిన ఘనుడుగా చంద్రబాబు గుర్తింపు పొందాడుని విమర్శించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, సింగల్ విండో అధ్యక్ష్యుడు జగదీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, జడ్.పీ.టీ.సీ బాలకృష్ణ నాయుడు యువ పారిశ్రామికవేత్త హరీష్ రెడ్డి, సర్పంచ్ అంజనమ్మశ్రీరాములు, ఎంపీటీసీ షామీర్, వాటర్షెడ్ చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయరాం రెడ్డి, మండల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు కన్వీనర్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

### అబార్షన్స్ చేసినా, మరణానికి కారణమైన

# ఆసుపత్రులపై చట్ట ప్రకారం చర్యలు : డిఎంహెచ్ఓ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదిత చట్టం అములు పరచటంలో భాగముగా డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆహ్వానితులుగా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.పాల్ రవికుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. శ్రీదేవి, ప్రోగ్రాం అధికారులు డా,సుజాత, డా.అనుపమ, డా.నారాయణస్వామి, డా.రవిశంకర్, కమిటీ మెంబర్స్ ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ సిరప్ప, రెడ్స్ సంస్థ భానుజ, హెడ్స్ సంస్థ విజయ్ కుమార్, సర్వజన ఆసుపత్రి స్త్రీ వ్యాధి నిపుణులు డా.సౌజన్య, చిన్న పిల్లల వ్యాధి నిపుణులు డా.భాస్కర్ నాయక్, డెమో ఉమాపతి, లీగల్ అడ్వైసర్ సంధ్యారాణి, ఆశారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి మాట్లాడుతూ ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను సమాజంలోని ప్రతి ఒక్కరికీ తెలియ పరచాలన్నారు. జిల్లాలో ఏ ఆసుపత్రిలోనైనా అక్రమంగా అబార్షన్స్ చేసినా, మరణం సంభవించినా అందుకు బాధ్యులను చేసి చేసి ఆసుపత్రిని మూసివేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇదే సందర్భంగా కమిటీలో పలు తీర్మానాలు చేసారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి ఓబులు, విద్యాశాఖ మహేశ్వరి, ఉప డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వెంకటేసులు, వేణు, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# టిడిపితోనే యువతకు ఉపాధి సాధ్యం

**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి మద్దతుగా పరిగి మండలంలోని సేవ మందిర్, కోడిగిన హళ్లి, సుబ్బరాయన పల్లి, కాలుపల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనా అంతం అందించ డానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్ పేరుతో నిండా మోసం చేశారన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనతో 20 ఏళ్లు వెనక్కు వెళ్లిందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మళ్లీ అభివృద్ధి సాధ్యమన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు కూడా ఎన్నో హామీలిచ్చి చివరికి మొండి చేయి చూపారని, జగన్ అరాచకాలు అన్నీ ఇన్నీ కావన్నారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి తన నిరంకుశ వైఖరికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. మే 13న రాష్ట్ర ప్రజలు కూటమి



ప్రభుత్వాన్ని ఎన్నుకోబోతున్నారని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఎన్డీఏ కూటమితోనే బడుగుల భవిష్యత్తు -దేవానంద్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** బడుగు, బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల సమగ్ర అభివృద్ధి, మెరుగైన జీవన విధానం, ఎస్సీ కాలనీలు గిరిజన తండా లలో మెరుగైన వస్తువుల కల్పన ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రానున్న ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల కు అండగా నిలవాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసే దేవానంద్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మలకవేముల క్రాస్, ఇనుములవారిపల్లి తదితర గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో విస్తృ త ప్రచారం నిర్వహిం చారు. దశాబ్దాలుగా అన్ని రంగాలలో వెనుక బడిన బడుగు బల హీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సమగ్ర అభి వృద్ధి వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్డీఏ కూటమి ప్రత్యేక పథకాలు అమలు చేస్తుందని, వారు సమాజంలో ఎటు వంటి వివక్షతకు గురి కాకుండా గౌరవప్ర దంగా జీవించేలా చర్యలు చేపడుతుం దని దేవానంద్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బడుగులను తమ స్వలాభం కోసం వాడు కున్నారని, వారి సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడే పార్టీ బిజెపి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోంద న్నారు. ఐదు సంవత్స రాల వైకాపాలనలో ఎస్సీ ఎస్టీ బీసీలపై జరిగిన దౌర్జన్యాలు దాడులు హత్యాయ త్నాల గురించి వివరిం చారు. అలాగే ఎస్సీ ఎస్టీ



బీసీ మైనారిటీ సబ్ ప్లాన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసిం దని వివరించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు కు అధికారం అందించా లన్నారు. కూటమి అభ్యర్థులుగా ఎన్నిక లలో బిజెపి అభ్యర్థిగా ధర్మవరం నియోజకవ ర్గంలో పోటీ చేస్తున్న సత్య కుమార్ యాదవ్ ను. హిందూపురం పార్లమెంటు కు టిడిపి అభ్యర్థిగా నిలిచిన బికె పార్థసారథికి అఖండ విజయం అందించి, బడుగుల ఐక్యత చాటా లన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం బిజెపి జనరల్ సెక్రటరీ శ్రీధర్, ముదిగుబ్బ క్లస్టర్ ఇంచార్జ్ శాంత కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాగేంద్ర, వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీకి గుడ్ బై చెప్పి

# టిడిపిలోకి పలువురి చేరిక

**-పార్టీలోకి ఆహ్వానించిన పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్** పట్టణంలోని 26వ వార్డుకు చెందిన 50 కుటుంబాలు వైసీపీకి బై బై చెప్పి టిడిపి కండువా కప్పుకున్నారు. టిడిపి నాయకులు ఉపేందర్ నాయుడు టైలర్ గోపాల్ , ఎంజీ కాలనీ షఫీ, నాగంజి, సల్మా ఆధ్వర్యంలో పరిటాల శ్రీరామ్ సముక్షంలో టిడిపిలోకి చేరారు. వీరందరినీ పార్టీలోకి ఆహ్వానించి కండువాలు వేశారు. వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులు ఇరువురిని బంపర్ మెజార్టీతో గెలిపించి ఒకరిని అసెంబ్లీకి మరొకరు పార్లమెంటు పంపాలని ఆయన కోరారు. ఈ కొద్ది రోజులు పట్టణమంతా తిరిగి అభ్యర్థులు విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రశాంతంగా బీసీ గురుకులాల్లో ప్రవేశ పరీక్ష

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాల కోసం అర్హత పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసిందని జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి పేర్కొన్నారు. మొత్తం 11 పరీక్షా కేంద్రాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరిగిందని తెలిపారు. మొత్తం 2537 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోగా,2043 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 494 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షల సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినట్లు డిడి తెలిపారు.

### కేతిరెడ్డి ఫ్యామిలీని

# మరోసారి ఆశీర్వదించండి

**- కేతిరెడ్డి రమాదేవి, కేతిరెడ్డి మౌనామృతారెడ్డి**

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** కేతిరెడ్డి ఫ్యామిలీ మరోసారి ఆశీర్వదించండి అంటూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి పట్టణంలోని ఓంశాంతి నగర్ లో శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వార్డులో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలకు లబ్ధి పొందిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరింత సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. లిహరిజనవాడలో మౌనమృతారెడ్డిలి అలాగే ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కోడలు, కేతిరెడ్డి సాయి ప్రతాపరెడ్డి సతీమణి మౌనమృతా రెడ్డి హరిజనవాడలో ప్రచారం నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తు ఓటు వేసి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# టిడిపిలోకి వలసల పరంపర

**-పరిటాల శ్రీరామ్ సమక్షంలో 50 కుటుంబాలు చేరిక**



**ధర్మవరం మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. శనివారం ధర్మవరం మండలం సుబ్బారావుపేట చెందిన పలువురు వైసీపీక గుడ్ బై చెప్పి పరిటాల శ్రీరామ్ లో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు నందకుమార్ మరియు ఆయన ఆధ్వర్యంలో వైసీపీ చెందిన 50 కుటుంబాలు స్థానిక పంచాయతీ,మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో, పరిటాల శ్రీరామ్ సముక్షంలో టిడిపిలోకి చేరగా వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేస్తే ప్రతి ఒక్కరికి ఫలితం ఉంటుందని మరో 15 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని కొద్ది రోజులు కష్టపడి అసెంబ్లీకి పోటీ చేస్తున్న సత్య కుమార్ కమలం గుర్తుకు, పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీకే పార్థసారథి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అదే విధంగా కాకుండా మండల వ్యాప్తంగా పర్యటించి ఓటర్లను చైతన్యవంతులు చేసి ఎన్టీఆర్ అభ్యర్థులను గెలిపించేలా తమవంతు కృషి చేయాలని ఆయన కోరారు.

### సూపర్ సిక్స్ పథకాలతో

# టిడిపి నాయకులు విస్తృత ప్రచారం



**రొద్దం, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి సవితమ్మ భర్త వెంకటేశ్వర్లు మండల నాయకులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను, పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథిని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, మాధవ నాయుడు, ఈ చిన్నపయ్య, పి చంద్రమౌళి, వెంకటరామిరెడ్డి, జీవీపీ నాయుడు, శ్రీనాథ్ చౌదరి, చెన్నకేశవులు, వాల్మీకి చంద్రశేఖర్, వీరాంజనేయులు, చంద్రశేఖర్, అక్బర్, దాసరి కనుమప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### వైసీపీని వీడి

# 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రెడ్డిచేరువుపల్లి గ్రామం నుండి వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీ లోకి చేరిన వారు వాలంటీర్ అనిత, వాలంటీర్ వెంకట నారాయణ, నాగలక్ష్మి, వేణుగోపాల్, ఆదిమూర్తి, నిడిమామిడప్ప, వినోద్, జె నిడిమామిడప్ప, సోమశేఖర్, రామంజినప్ప. గోరంట్ల మండలం కాలేకుంటపల్లి గ్రామం నుండి భూషన, శ్రీనివాసులు, హరీష్, రవికుమార్, రామాంజనేయులు, గంగాధర్, నరసింహులు, తదితరులు తమ్మినాయన పల్లి గ్రామం నుండి గొల్ల లక్ష్మన్న, గొల్ల చిన్న మాదప్ప, తదితరులు వైసీపీ పార్టీ వీడి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టలో చేరిన వారందరికి సవితమ్మ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెదపల్లి సుబ్బరాయన పల్లి గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో శనివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టా రు. ఈ సందర్భంగా పెదపల్లి, సుబ్బరా యునిపల్లి, పెదపల్లి పెద్ద తండా, చిన్న తండా, గ్రామాల్లో నాయకులు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియపరచి ఉమ్మడి అభ్యర్థి అయిన పల్లె సింధూర రెడ్డిని గెలిపించాలని వారు కోరా రు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహానంద, అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, డాక్టర్ రాఘవేంద్ర, మురళి నాయక్, తెలుగుదేశం నాయకులు శ్రీరామ్ నాయక్, బొమ్మ య్య, శివప్ప ఆకుల కుళ్లాయప్ప చంద్రశేఖర్ రెడ్డి ,జనసేన మండల అధ్యక్షులు పెద్దన్న, శ్యాంసుందర్ ,వెంకటేష్ నాయక్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన సిపిఐ డివిజన్ కార్యదర్శి

**– కండువా కప్పిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట**

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట %శ్రీ% కార్యాలయంలో సీపీఐ డివిజన్ కార్య దర్శి ఇసాక్, పలువురు అనుచరులు శనివారం సిపిఎం విడి తెలుగు దేశం పార్టీలో చేరారు. ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారు, ఆరిఫ్, షరీఫ్, ము బారక్, ముజ్జు, సాహిల్, నరసిం హులు, మహమ్మద్ జియా, అల్లబకాష్, ముబారక్, రియన్, షోయబ్,రహీం బాషా,రమేష్,శివశంకర్,బాబా,సలీమ్, గౌస్, రహమతుల్లాహ్, రియాజ్, గంగరాజు, మహమ్మద్ సైద్ తదితరులు ఉన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్



నల్లమాడ, మేజర్ న్యూస్ : వేసవిలో తాగునీటి ఎద్దడి ఎక్కువగా ఉండడం... తరచూ విద్యుత్ మో టర్లు స్టార్టర్లు మర్మతు ల తోపాటు బోరు బావులలో నీటిమట్టం తగ్గిపోవడం అందులో కొత్త పైపులు ఏర్పా టు చేయడం జరుగు తోంది. మంచినీటి సమస్య ఎక్కడ ఉన్న ప్రజలు సమాచారం అందిస్తే వెంటనే సర్పంచ్ భారతి బాయి స్పందించి పరిష్కా రానికి చర్యలు చేపడు తున్నారు. మండల కేంద్రంలోని నాగులు కట్ట, కొండ్రువారిపల్లి తదితర కాలనీలో నీటి సమస్య పరిష్కరించ డంతో అధికారులకు, సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇల్లు దగ్ధం



అగలి మేజర్ న్యూస్ :అగలి మండల పరిధిలోని హెచ్ డి హళ్ళి గ్రామపంచాయ తీలోని గాయత్రి కాలనీ గ్రామంలో శనివారం రంగప్ప కు చెందిన ఇల్లు దగ్ధమై మూడు లక్షల ఆస్తి నష్టము జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు అందించిన వివరాల మేరకు రంగప్ప భార్య కట్టెలపోయ్యితో వంట చేస్తుండగా ఉన్న పళంగా మంటలు చెలరేగి ఇల్లు దగ్ధమైందని వారు తెలిపారు. ఇంటిలో 40 బస్తాలు ఎర్రగడ్డలు,నాలుగు బస్తాలు బియ్యం, నాలుగు బస్తాలు రాగులు,నగదు 30 వేలు రూపాయలు వంట సామాగ్రి మూడు బస్తాలు ఎరు వులు మొత్తం కాలి బూడిద అయిందని బాధితుడు రంగప్ప కన్నీటి పర్యంతమయ్యారు. ఉన్నదంతా నష్టపోయామ ని ఇప్పుడు జీవనోపాధి ఎలా చేయాలని అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఈ ప్రమాదం సంభవించినట్లు బాధితులు తెలిపారు. కావున సంబంధిత అధికారులు స్పందించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజలంతా జగనన్న పాలన కోరుకుంటున్నారు

**– ప్రచార కార్యక్రమంలో వైసిపి నాయకులు సాధిక్**

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోనూ, కదిరి నియోజకవర్గంలోనూ మళ్ళీ ప్రజల ఆశీ స్సులతో ఎన్నికల్లో వైసీపీ జెండా రెపరె పలాడడం ఖాయమని, రాష్ట్ర ప్రజలు మళ్లీ జగనన్న పాలన రావాలని కోరుకుంటున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ భర్త, వైసిపి నాయకు లు పరికి సాధిక పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 16 వార్డు నాగిరెడ్డిపల్లి లో కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ హమ్మద్ కు మద్దతుగా ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కొనసా గించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని తాము ఓటర్లను అభ్యర్థిం చడం జరిగిందని.. సైతం అదే రీతిలో తాము జగనన్నను గెలిపించుకుంటామని చెబుతుంటే తమ కెంతో ఆనందం



కలిగిం దన్నారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్ పోటీ చేస్తున్నారని ఫ్యాను గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఫ్యాన్ ప్రభంజనంను ఆపలేరు

**– మళ్లీ వైసీపీ అధికారం – ప్రచార కార్య క్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**



అమడగూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మళ్లీ వైసీపీకి అధికారం అని.. చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు ఫ్యాన్ స్పీడుకు కొట్టుకుపోవడం ఖాయమని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజ కవర్గంలోని ఆరు మండ లాల్లో నెలకొన్న తీవ్ర కరువు దృష్ట్యా అన్ని మండలాలకు కృష్ణా జలాల నుంచి నియోజక వర్గంలోని 193 చెరువులకు నీరు నింపుతానని పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలం లోని తుమ్మల గ్రామపంచా యతీ పరిధిలో తుమ్మల, బాట్లప ల్లి, కొత్తపేట, సద్దుల వాండ్లపల్లి, వెంకట నారాయణ పల్లి, క్రాస్ తదితర గ్రామాల్లో పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. తొలుత ఆయా గ్రామాల్లోని వైఎస్ ఆర్సిపి శ్రేణులు, ప్రజానీకం ఎమ్మెల్యే దుద్దికుంటకు భారీ స్వాతం పలికారు. మహిళల సైతం ముందుకొచ్చి ఎమ్మెల్యే దుద్దుకుంటకు హారతులు బట్టి తమ అభిమానాన్ని చాటు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దు కుంట గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న చేపట్టిన నవ రత్నాల తో పాటు, పలు సంక్షే మ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజక వర్గం లోని 193 చెరువులకునీరు నింపి తీరు తానని ఎమ్మెల్యే దుద్దుకుంట రైతులకు హామీ ఇచ్చారు. అంతగాకుండా కూటమి పేరుతో చంద్రబాబు, పవన్ బాబు, లోకేష్ బాబు, పల్లె బాబు, బాలయ్య బాబులు వంద మంది వచ్చినా మళ్లీ జగనన్నే ముఖ్యమం త్రి అవుతారని ఎమ్మె ల్యే ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు ముఖ్యమంత్రిగా జగన్ అన్నను, పుట్టపర్తి శాసనస భ్యులుగా మీ బిడ్డ దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని అఖండ మెజార్టీ తో గెలిపిస్తారని ఎమ్మె ల్యే ప్రజలకు అభ్యర్థిం చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సూర్య నారాయణ రెడ్డి, వైఎస్ఆర్సిపి మహిళ రాష్ట్ర అధ్యక్షులు దేశా యి భారతి, దేశాయి సుదర్శన్ రెడ్డి, సర్పంచులు లక్ష్మీ నరసమ్మ, ఆది నారాయణ, శ్రీధర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, శంకర, సురేందర్ రెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్లు రంగారెడ్డి, లక్ష్మీనారాయణ, మండల రైతు సంఘం అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కొండారెడ్డి, ఎసి సెల్ ప్రభాకర, కాసింపిరా,సుబ్బారెడ్డి, మాధవరెడ్డి, దేశ యి,శ్రీనివాస్ రెడ్డి, దేశాయ్ అమర్నాథ్ రెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, ఉమాపతి రెడ్డి, శ్రీనివాసులు, భాష, శివ నాయక్, సేవేనాయక్, రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భవిష్యత్తు కోసం...చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి..

**– టీడీపీ అభ్యర్థి పల్లె సింధూరకు మద్ద తుగా ఎన్నికల ప్రచారంలో భర్త పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి**

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ప్రజల భవిష్యత్తు కోసం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాల్సిన అవసరం ఉందని టిడిపి యువ నాయకుడు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్ద తుగా ఆయన నల్ల మాడ పంచాయతీ లోనీ ఎద్దుల వాండ్ల పల్లి ,పెద్దకోట్లపల్లి ,సోమగుట్టపల్లి, కొండ్రు వారిపల్లి గ్రామాల్లో శనివారం పర్య టించి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పుట్టపర్తి నియోజక వర్గ అభివృద్ధి చెందాలంటే పల్లె సింధూర రెడ్డిని టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా గెలిపించాలని ఓట ర్లను కోరారు. టిడిపి అభ్యర్థులైన పల్లె సింధూర హిందూపు రం పార్ల మెంటు టిడిపి ఉమ్మడి అభ్యర్థి పార్థ సారథి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించా లని అభ్యర్థించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి,



హిందూ పురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పార్థసారథి నీ గెలిపిస్తే మన సమస్యలు పరిష్కారం అవుతా యని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా అభ్యర్థి మక్బుల్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి..

**– వైసిపి నాయకులు**



తనకల్లు, మేజర్ న్యూస్ : త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైఎస్ఆ ర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కదిరి వైకాపా నాయకులు ఇస్మాయిల్, సాదత్ అలీఖాన్ ఓటర్లను కోరారు. శనివారం మండల పరిధిలోని బాలస ముద్రం గ్రామం, మారప్ప గారి పల్లి, ప్రతి ఇంటికి తిరుగు తూ అభివృద్ధి కార్యక్ర మాలు గురించి వివ రిస్తూ మరోసారి జగన్ ముఖ్యమంత్రిని చేసు కోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అలాగే ఎంపీ అభ్యర్థి శాంత మ్మను, ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ ల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. వారు మాట్లా డుతూ గడిచిన ఐదు సంవత్సరాల ప్రజా పాలన రెట్టింపు ఉత్సా హం పాలన కావాలంటే జగనన్నను ముఖ్య మంత్రి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పోలం సిద్ధా రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, అశోక వర్ధన్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## కందికుంట విజయం కోసం కృషి చేద్దాం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : కదిరి తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ విజయం కోసం ఎన్ని సమస్యలు ఉన్నా.. అంతా కలిసి కట్టుగా పనిచేయాలని మండల టీడీపి నాయ కులు తీర్మానించారు. శనివారం మండల కేంద్రంలో టీడిపి మాజీ మండల కన్వీనర్ దాదెం శివారెడ్డి కాంప్లెక్ యందు మండల కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నల్లచె రువు పంచాయితీ పార్టీ శ్రేణులు తో సమావేశం నిర్వ హించారు. ముందుగా కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో బాగంగా ఈ నెల 30 వ తేదిన కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ నల్ల చెరువులో పాల్గొంటారని. అందురు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మాజీ మండల కన్వీనర్ దాదేం వెంకట శివారెడ్డి మాట్లాడుతూ కలిసి మెలసి అందురు కట్టుగా పనిచేయాలని. ఈ ఎన్నికలు మన పార్టీకి చలా ముఖ్య మైనవని రాష్ట్ర అభివృద్ధి చంద్ర బాబు తోనే సాధ్యం అని ప్రచార కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయా లన్నారు. సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ యద్దుల ఆంజినప్ప, మాజీ డైరక్టర్ వేమనారా యణ, లక్ష్మి నారా యణ, బేకరి నాగరాజు, త్రిలోక్, ఆంజన ేయులు, గంగులప్ప, శ్రీరాములు, శ్రీనివాసులు, వేమయ్య, షరీఫ్, చలమయ్య, బాబు, సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.



# విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న జగనన్నకే మా తొలి ఓటు

## - ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్‌తో ఎన్.పి కుంట యువత

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** రాష్ట్ర భవిష్యత్తుతో పాటు నిరుపేదల విద్యార్థుల ఎదుగుదల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం జగన న్నకే మా తొలి ఓటు వేస్తామంటూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ తో ఎన్.పి కుంట యువత పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో సింగల్ విండో అద్యక్ష్యుడు జగదీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, యువ పారిశ్రామికవేత్త బాల కృష్ణ నాయుడు ఆధ్వ ర్యంలో ఎన్పీ కుంట , రెడ్డివారిపల్లి, చిన్నసా నివారి పల్లి గ్రామాలలో నిర్వహించిన గడప గడపకు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుతో పాటు సామాజిక సాధికారత కోసం కృషి చేస్తున్న సీఎం జగన న్నకే మా తొలి ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతామని యువ కులంతా చెబుతు న్నారు. పేద పిల్లల చదువులు భారం కాకూడదని అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన వంటి పథకాలు ఇచ్చి తల్లులకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్న జగన



న్నను మేము ఎన్నటికీ మరువమంటున్నారు. నాడు - నేడు పథకం ద్వారా విద్య, వైద్య రంగాలలో విప్లవా త్మకమైన మార్పులు తీసుకువచ్చి నిరు పేదల కు మేలు చేకూ ర్చిన జగనన్నకే మరో సారి పట్టం కడతాం అంటున్నారు. విద్యార్థులకు ఇచ్చే ఆస్తి ఏదైనా ఉందంటే అది చదువు మాత్రమే అని చెప్పి నిరుపేద లకు సైతం వైద్య విద్యను చేరువ చేసిన జగనన్నను మరోసారి గెలిపించుకుంటా మన్నా రు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ భాష, వజ్ర భాస్కర్ రెడ్డి, యువ పారిశ్రామి కవేత్త హరీష్ రెడ్డి, సర్పంచ్ అంజనమ్మ , శ్రీరా ములు, షామీర్, సుబహాన్, అస్లాం, మండల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు కన్వీనర్లు, డైరెక్టర్లు, అభిమా నులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ఉత్తుత్తి హామీలతో జనాలకు మళ్ళీ టోకరా..

## - నిధులు కేంద్రానివి - పేరు జగన్ సర్కారుది - వైసీపీ మేనిఫెస్టోపై సత్య కుమార్ యాదవ్

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో లో మరో మారు ఉత్తుత్తి హామీలతో జనాలకు టోకరా వేయడానికి సిద్ధం అయ్యాడని ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. బత్తలపల్లి మండలంలోని సంగాల, వరదాపురం, కొత్త కట్ట(విశ్వనాథ్ పురం), చిన్నే కుంటపల్లి, ఓబులా పురం, రామాపురం, కొడేకండ్ల, తంబాపురం, జ్వాలా పురము, గుమ్మలగుంట, చెన్నారాయపట్నం, అప్రా చెరువు, పోట్లమర్రి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కమలం గుర్తుకు ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్లకు మోసం చేయడానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ మేనిఫెస్టోను విడుదల చేశారని, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోకే అబద్ధాలు రంగరించి ఇప్పుడు విడుదల చేశారని చెప్పారు. అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో మేనిఫెస్టోలో ఉన్న ఒక్క హామీ కూడా అమలు చేయకుండా ప్రజల నెత్తిన టోపీ పెట్టిన జగన్ సర్కారు ఇప్పుడు ఏం





మొహం పెట్టుకొని ఓటర్ల ముందుకు వస్తోందని ఆయన ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అంటూ రాష్ట్ర ప్రజలను మోసం చేసి జగన్ బ్రాండ్ మద్యాన్ని తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడార న్నారు. రాష్ట్రం కోసం కేంద్రం కోట్లాది రూపాయలు నిధుల్ని ఇస్తున్నప్పటికీ వాటికి జగన్ పేరు పెట్టి తమ సొంత నిధులు ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుం టున్నారని అన్నారు. రైతులకు పీఎం కిసాన్ యోజన, రేషన్ దుకాణాల్లో ఇచ్చే బియ్యము, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా పేదల ఇళ్ళు తోపాటు మరెన్నో పథకాలకు కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పారు. రాష్ట్రంలో గత 5 సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయల ఇసుకను కొల్లగొట్టడం తో పాటు విలువైన సహజ వనరులను దోచుకున్నా రని చెప్పారు. రాష్ట్ర యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నకిలీ మద్యం, గంజాయి, డ్రగ్స్ లతో రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా అక్రమార్జనకే ప్రాధా న్యం ఇచ్చిన జగన్ ను ప్రజలు నమ్మబోరని, ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి రాష్ట్రంలో బిజెపి, టిడిపి , జనసేనల ట్రిపుల్ ఇంజన్ సర్కారును తేవడానికి ప్రజలు సిద్ధమయ్యారని చెప్పారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ మాధవరెడ్డి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన గ్రామాలైన బాలసముద్రం, టి.సదుం, కొక్కంటి,డి. చెక్కవారిపల్లి గ్రామాలలో శనివారం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి సందర్శించారు. ఆయా గల పోలింగ్ కేంద్రా లను తనిఖీ చేసి పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ అందరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కదిరి డి.ఎస్.పి శ్రీలత, రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ధరణిబాబు పోలీసులు పాల్గొన్నారు.

# ప్రకాష్ రెడ్డి.. మీరు చేసే ప్రతి దాడికి సమాధానం చెప్పే రోజు వస్తుంది..

## - ఈ ఎన్నికల్లో గెలిచేది టీడీపీనే.. ప్రకాష్ రెడ్డిని తరిమికొడదాం
## - ఎన్నికల ప్రచారంలో నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత

**చెన్నే కొత్తపల్లి: మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పర్యటన సందర్భంగా మాట్లాడుతూ ప్రకాష్ రెడ్డి సోదరు లు ఆయన అనుచరులు చేసే ప్రతి దాడికి సమాధానం చెప్పుకునే రోజు వస్తుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె చెన్నేకొ త్తపల్లి మండలం బసినేపల్లి, ఉప్పరవాండ్ల కొట్టాల, నాగస ముద్రం, ఎన్.ఎస్.గేట్ తదితర ప్రాంతాల్లో పర్యటిం చారు. గ్రామానికి వెల్లిన పరిటాల సునీతకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఆమె గ్రామాల్లో రోడ్ షోతో పాటు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిం చారు. ఏ గ్రామంలో ఎంత అభివృద్ధి చేశాం.. ఎన్నినిధు లు ఇచ్చాం.. ఏ ప్రాం తంలో చెరువులు నింపామన్నది వివరించారు. మరోవైపు ఈ ఐదేళ్లలో మీ గ్రామాల్లో ఏం జరిగిందన్నది ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. ప్రకాష్ రెడ్డిని గెలిపించిన నాయకులు దీనికి కచ్చితంగా సమాధా నం చెప్పి



తీరాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల తీరుతో చాలా మంది తెలుగుదేశం పార్టీలోకి వస్తుంటే దానిని జీర్ణించుకోలేక దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెన్నేకొత్తపల్లి మండలంనుంచి పార్టీలో చేరిన వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. నాగస ముద్రంలో చంద్రకు చెందిన అరటిచెట్లు కాల్చివేశారని.. ఓబిలేసు ఇంటిపై దాడి చేశారన్నారు. వెంకటంపల్లిలో బోయ గోవిందు పై దాడి చేశారని.. అలాగే ఎర్రోనిపల్లి దళితుడైన గణేష్‌పై దాడి చేయించారన్నారు. మేడాపురం లో రత్నమ్మకు సంబంధించిన చీనిచెట్లును కాల్చివేశా రన్నారు. కనగానపల్లి మండలం మద్దెలచెరువు గ్రామానికి తాము ఎన్నికల ప్రచారానికి వెళ్తే గొడవలు సృష్టించా రన్నారు. కోనాపురంలో కారు ధ్వంసం, గడ్డివాములు కాల్చివేశారన్నారు. ముత్తవకుంట్లలో చెట్లు నరికివేయిం చారని.. భానుకోటలో గడ్డివాములు కాల్చి వేశారన్నారు. రామగిరి మండలం ఎంపిటిసిని బలవంతంగా తీసుకెళ్లారని సునీత అన్నారు. ఇలా చెబుతూ పోతే వీరి అరాచకాలకు హద్దే లేకుండా పోయిందన్నారు. అందుకే వీటిని కచ్చితంగా సమాధానం చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. కచ్చితంగా వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని.. ప్రకాష్ రెడ్డిని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు ఏవీ?

### –ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించే ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్లకు వైసీపీ మేనిఫెస్టోలో నిధులచేయకుండా ఈ వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని ఎమ్మార్పీ ఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప ధ్వజమెత్తారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను నవరత్నాల పథకాలకు మళ్లించి దళిత, గిరిజనుల ద్రోహిగా జగన్మోహన్‌రెడ్డి మిగిలిపోయారన్నారు. 27 ఎస్సీ,ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దు చేసి ఈ వర్గాల ప్రజలను దుర్భర పరిస్థితుల్లోనికి నెట్టారని అక్కులప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారైనా మేనిఫెస్టోలోనైనా మేలు చేస్తారని ఎస్సీ, ఎస్టీలు ఎంతో ఆశగా ఎదురుచూస్తే....వారి ఆశలను ఆడిఆశలు చేశారని విమర్శిం చారు. దళిత, గిరిజనుల అభివృద్ధి వ్యతిరేకిగా జగన్ నిలిచాడన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపికి బుద్ది చెప్పి, ఎన్డీఏ కూటమికి ఓటు వేసి గెలిపించుకుందామని ఎస్సీ,ఎస్టీ ప్రజలకు అక్కులప్ప పిలుపునిచ్చారు.

## బ్రాహ్మణుల అభివృద్ధి, రాజకీయాల్లో ప్రాధాన్యత ఇచ్చింది వైఎస్ఆర్‌సీపీనే..

### –రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయ శాఖ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో బ్రాహ్మణుల అభివృద్ధి, రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పించింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయ శాఖ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 40 ఏళ్లుగా బ్రాహ్మణులను టిడిపి అణిచివేస్తుందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలోనే, మరలా ఇప్పుడు వైఎస్ఆర్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాజకీయంగా బ్రాహ్మణులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించిందని తెలిపారు. ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపు, నామినేటేడ్ పదవుల్లో బ్రాహ్మణులకు సముచిత కల్పించడంతో వారి నేడు రాజకీయంగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్నా ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి బ్రాహ్మణుల్లో చైతన్యం తెచ్చి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వరరావు ,డైరెక్టర్లు అంజిబాబు, ప్రసాద్ ,రాంబ్రహ్మం, సీనియర్ నాయకులు శేషగిరిరావు, అనంతపురం జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వెంకటశర్మ, పవన్ ,రమేష్,రఘు, రాధాకృష్ణ,వెంకటేశ్వర్లు, శ్రీధర్, రఘురాం సంపత్, తదితరులు బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జగమంత కుటుంబంగా.. జగనన్నకు అండగా నిలవండి

### – సంక్షేమ పథకాలు కొనసాగా లంటే జగనన్న సీఎం కావాలి

### – బెంగళూరులో ఎన్నికల ప్రచారంలో శ్రీనాథ్, విష్ణు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జగమంత కుటుంబంగా అండగా నిలిచి కదిరి వైఎస్ ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మ ద్ ను అత్యదిక మెజార్టితో గెలిపించా లని మండల సర్పం చులు శ్రీనాథ్ రెడ్డి, విష్ణు రెడ్డి లు పిలుపు నిచ్చారు. శనివారం బెంగళూరు లోని ఇబ్బళూరు, బొమ్మిన హల్లి, కే.ఆర్ పురం, తొగుర్ లలో నివాసం ఉంటున్న బొమ్మిరెడ్డి పల్లి, జోగన్న పేట, యం.అగ్రహారం, అల్లు గుండు గ్రామాల వాసులను కలిసి వారి ఇంటింట కలియ తిరు గుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా సర్పంచులు కు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచార పత్రాలును అందిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సర్పంచులు శ్రీనాథ్, విష్ణు మాట్లాడుతూ ఐదేళ్ల జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండటం తో పాటు పెద వర్గానికి చెందిన కుటుంబా లుకు చెందిన అన్ని వర్గాలవారు ఆనం దంగా జీవిస్తున్నారని. పేదల కోసం పరిత పించే జగనన్న పెదలుకు లక్షలా ది కార్లును చేయాలన్న మంచి ఉద్దేశ్యంతో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగా లంటే మల్లి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకో వాలన్నారు. సోము శేఖర్ రెడ్డి, వినయ్ పాల్గొ న్నారు.



## ప్రజాస్వామ్యం గొప్పదనాన్ని కాపాడాలి

### – సత్యసాయి జిల్లా ఎన్నికల పరిశీలకులు



పుట్టపర్తి మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యం గొప్పదనాన్ని కాపాడాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు పేర్కొన్నారు. మడకశిర, హిందూపురం, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ అన్బుకుమార్, రాప్తాడు, కదిరి, ధర్మవరం నియోజవర్గాలకు సంబంధించిన జనరల్ అబ్జర్వర్ దీపక్ రామచంద్ర తివారిలు శనివారం కలెక్టర్ కార్యాలయం లో ఎన్నికల ఉల్లంఘన ఫిర్యాదులపై సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు, డిఆర్ఓ కొండయ్యలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్లు అన్బుకుమార్ మాట్లాడు తూ ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహణ ఒకటే అజెండా ఉండాలని, ఏ ఇతర అజెండా ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం గొప్పదనాన్ని కాపాడాలని తద్వారా మాతృదేశాన్ని, రాజ్యాంగానికి వన్నె తేవాలని ఆయన చెప్పారు. ఎటువంటి అపోహ లకు తావు లేకుండా పనిచేసి జిల్లాను ఆదర్శంగా నిలపాలని ఆయన సూచించారు. ప్రతిరోజు ఎన్నికల ప్రవర్తన నియమావళి పై కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు నేరుగా రాజకీయ పార్టీలు సంబంధించిన అభ్యర్థులు కలవచ్చు అన్నారు. ఉదయం 12 గంటల లోపు, ఫోన్ ద్వారా నైనా సంప్రదించవచ్చునన్నారు. 98928 8783. దీపక్ రామచంద్ర తివారి మాట్లాడుతూ రాప్తాడు,పెనుగొండ, ధర్మవరం వర్గాలకు ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై తన 9849288782 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ప్రతిరోజు 12 గంటల లోపు రాజకీయ పార్టీ ప్రతినిధులు స్వయంగా సంప్రదించ వచ్చునన్నారు జిల్లాలో సాధారణ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేం తవరకు ప్రజలు ఎన్నికల నియమావళి ఉల్లంఘన, శాంతి భద్రతలు, తదితర ఎన్నికలకు సంబంధించి ఏ విషయంపైన అయినా తనకు ఫిర్యాదు చేయవచ్చన్నారు తెలిపారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరుపుటకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో పనిచేస్తున్న ఎన్నికల వివిధ బృందాలు, కంట్రోల్ రూం పని విధానాన్ని వివరించారు. అనంతరం జనరల్ అబ్జర్వర్లు కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి కమిటీ రూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లైసెన్ ఆఫీసర్లు వ్యవసాయ శాఖ జెడి సుబ్బారావు, హౌసింగ్ పీడీ వెంకటరమణ, మత్స్య శాఖ ఏడి చంద్రశేఖర్ రెడ్డి,కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి రామకృష్ణయ్య, ఎంసి ఎంసి నోడల్ అధికారి వేలాయుద్ధం అధికారులు పాల్గొన్నారు.

## కోడిగేనహళ్లి అందుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు సంప్రదించండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా పరిగి మండలంలో ఉన్న కోడిగేనహళ్లి గ్రామంలోని ప్రభుత్వ అందుల ఆశ్రమ పాఠశాల సేవా మందిరంలో 2024 25 విద్యా సంవత్సరానికి ఒకటవ తరగతి నుండి పదో తరగతి వరకు అందుల విద్యార్థుల ప్రవేశాలు జరుగుతున్నాయని, జిల్లాలోని అందులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విభిన్న ప్రతిభావంతుల, పోయేవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి ఎస్.అబ్దుల్ రసూల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుల పాఠశాలలో ప్రవేశాల కోసం 40% శాతం లోపం ఉన్న సదరం సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వీటితోపాటు జనన, కులధృవీకరణ సర్టిఫికెట్, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం ఉండాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో ప్రవేశం పొందిన అంద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వసతి, నాణ్యమైన భోజనం, కాస్మోటిక్ చార్జీలు, హెూల్డింగ్ స్టిక్స్, బ్రెయిలీ పుస్తకాలు, బ్రెయిలీ కిట్స్, నాలుగు జతల బట్టలు, దుప్పట్లు, ట్రంకు పెట్టెలు, తదితరులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఎలాంటి ప్రవేశము కూడా లేదని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు సుశిక్షితులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన, కంప్యూటర్ విద్య నేర్పిస్తున్నట్లు తెలిపారు.

## ఏకగ్రీవంగా పాత్రికేయుల నూతన కమిటీ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండల కేంద్రములోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయా పత్రికలలో పనిచేస్తున్న పాత్రికేయులు సమావేశమయ్యారు.మండల నూతన కమి టీనీ ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గతంలో ఉన్న అధ్యక్షుడు యన మల హరినాథ్ రెడ్డినీ గౌరవంగా సన్మానిం చారు. ఆయన సేవలను కొనియాడా రు.అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడిగా (వార్త) కే.ఆంజనే యులు, గౌరవ అధ్యక్షు లుగా (ప్రజాశక్తి) శ్రీనివా సులు ను ఎన్నుకు న్నారు. తోటి పాత్రికే యులు ఇరువురిని దృశ్యాలువలు, పుల మాలలు తో ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలియ చేశారు. నూతన అధ్య క్షుడు అంజినేయులు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన తోటి పాత్రికేయులుకు ధన్యవాదాలు తెలి పారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం కు. అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. పాత్రికేయులు నాగరాజు, శివా రెడ్డి, విజ్జిరెడ్డి, ఆంజనేయులు, బాబు, ఆనంద్, మహే శ్వర రెడ్డి, జగదీష్, హరి, పాల్గొన్నారు.




## వైయస్సార్సీపి మ్యానిఫెస్టోను ప్రతి గడపకు చేర్చండి..

### – జేసిఎస్ జిల్లా కన్వీనర్ వెన్నం శివరామిరెడ్డి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రతి గడపకు చేర్చండి అని జె సి ఎస్ జిల్లా కన్వీనర్ వెన్నం శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర పాఠశాల విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి నివాసంలో బూత్ కమిటీలు, జే సి ఎస్ మండల కన్వీనర్ల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జగనన్న కోసం మనమంతా సిద్ధం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు రానున్న ప్రభుత్వంలో అందించే పథకాల గురించి ప్రతి గడపకు వివరించాలని కోరారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో 175 కు 175 అసెంబ్లీ 25కు 25 పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జగనన్న కోసం మనమంతా సిద్ధం అనే నినాదంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలోనూ ప్రతి గ్రామంలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలతో వారికి అవగాహన కల్పించి పెద్ద ఎత్తున వైఎస్సార్సీపీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ గోపి పాల్గొన్నారు.

## మా చెల్లికి ఒక అవకాశం ఇవ్వండి...

గార్లదిన్నె మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు కిన్నర శ్రీ మాట్లాడుతూ... మా చెల్లి బండారు శ్రావణి శ్రీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో గేట్ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ బోలె పాండు , ఇల్లూరు రామాంజనేయులు, సుంక , చల్లా నాగరాజు, గుత్తా హరి, సామల మధు కోటంక జయరాముడు తదితరులు పాల్గొన్నారు



# వడదెబ్బ ప్రాణాంతకం...

## ఉపాధి కూలీలు అప్రమత్తంగా ఉండాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయని, వడదెబ్బ ప్రాణాంతకమని, ఉపాధి కూలీలు వడదెబ్బ పట్ల అవగాహన కలిగి ఉండాలని సిహెచ్ఓ వి నాగ రంగయ్య తెలిపారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆదేశాల మేరకు శనివారం వైద్య ఆరోగ్య సిబ్బంది నేరమెట్ల గ్రామ క్షేత్రస్థాయిలో ఉపాధి కూలీలకు వడదెబ్బ సోకకుండా అనుసరించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎండలో తిరగరాదని సూచించారు. అలా జరిగితే వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఎండలో ఎక్కువ సమయం పనిచేయడం వల్ల శరీరంలో నీరంతా చెమట రూపంలో బయటికి వెళ్లిపోవడం తో శరీరం నిర్జలీకరణ కు గురై వడదెబ్బ తగులుతుందన్నారు. అధిక జ్వరం, తలనొప్పి, మగతగా ఉండటం, అధిక దాహం వేయడం, తూలుతూ నడవడం లాంటి లక్షణాలు వడదెబ్బకు సూచనగా తెలిపారు. వడదెబ్బ సోకిన బాధితులను వెంటనే నీడ పాటుకు చేర్చి, దుస్తులు వదులు చేసి, శరీరాన్ని తడిగుడ్డతో తూడ్చాలని తెలిపారు. వెంటనే ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని తాపించి, వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. వేసవిలో బయట తిరిగే సమయంలో తాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని, కాలికి చెప్పులు, తలకు టోపీ లేదా రుమాలు ధరించాలని చెప్పారు. నల్లటి దుస్తులు ధరించరాదని, తెల్లని కాటన్ దుస్తులు ధరిస్తే మేలని, మద్యపానం, ధూమపానం చేయరాదని, మసాలా ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు లలిత, సలీమా బేగం, సీఓ భగవాన్ దాస్, ఆశా కార్యకర్తలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఆవుల ఈశ్వరప్ప మృతదేహానికి నివాళులర్పించిన క్లస్టర్ సన్నన్న



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం కెయస్ దొడ్డి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఆవుల ఈశ్వరప్ప వడదెబ్బ తగిలి శనివారం మరణించాడు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండల క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న ఆ గ్రామానికి వెళ్లి ఆవుల ఈశ్వరప్ప కుటుంబాన్ని పరామర్శించి 10,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న ఈశ్వరప్ప కుటుంబానికి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 75 వీరపురం గ్రామ సర్పంచ్ నాగరాజు, బేలోడు సంజీవ, చారికి, పాలయ్య పై దొడ్డి రాజు సిరిగేదొడ్డి సర్పంచ్ శీన, బిఎల్ఎ బసవరాజు, మొలక ల్మూర్, నాగరాజు, గ్రామ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఎందుకు మైనారిటీలను మోసం చేస్తున్నావ్

### - స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షుడు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మైనారిటీలను జగన్ మోసం చేస్తున్నారని వైసిపి ప్రభుత్వం పై స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు మైనారిటీ లీడర్ బిఎం నాదల్ ఫైర్ అయ్యారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మైనారిటీలకు షాదీ ముబారక్, రంజాన్ తోఫా, విదేశీ విద్య, మసీదుల మరమ్మత్తుల నిర్మాణ నిధులు, మైనార్టీ కార్పొరేషన్ నిధులు ఈ పథకాలు ఆ జగన్మోహన్ రెడ్డి ఆపేశారని, రాయదుర్గం మైనార్టీల రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఈద్గా మస్జిద్ కాంపౌండ్ వాల్ నిర్మాణం ఆపేశారని మైనారిటీలంతా చంద్రబాబు వైపే ఉన్నారని. కాలువ శ్రీనివాసులుకి మైనారిటీలు అండదండలు ఉన్నాయని. మైనారిటీల రిజర్వేషన్లకు అడ్డంకులు ఉండవని తెలిపారు. మైనారిటీలంతా ఈ కాలువ శ్రీనివాసులకు అండగా నీ గెలుపునకు కష్టపడుతున్నారని తెలిపారు.

# కళ్యాణదుర్గం జీవనాడి బిటిపిని పూర్తి చేసి నీళ్ళు ఇస్తాం

## ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన ప్రాంతం ఇక్కడ సాగునీరు త్రాగునీరు చాలా అవసరమైన ప్రాంతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కళ్యాణదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తామని కళ్యాణదుర్గం టిడిపి ఉమ్మడి పార్టీ అభ్యర్థి నేని సురేంద్రబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బ్రహ్మసముద్రం మండలం ఎనకల్లు గ్రామంలో ఎన్నికల ప్రచార రోడ్ షోలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సురేంద్రబాబుకు పూల వర్షం కురిపించి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి సురేంద్ర బాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని ఇక్కడ సాగు తాగునీరు చాలా అవసరం నియోజకవర్గానికి జీవనాడి అయిన బీటీపీ కాలువ తవ్వి పూర్తిచేసి రెండున్నర ఏళ్లలో సాగునీరు తీసుకొస్తామని ఇక్కడి ప్రాంత ప్రజలకు సాగునీరు ఇస్తే మంచి పంటలు పండిస్తారు అని పండ్ల తోటలు కర్బూజా కూరగాయలు టమోటా పండించి అంతర్జాతీయ స్థాయిలో అమ్మకాలు చేస్తారని అంతేకాకుండా నీళ్లు వస్తే బోరు బావులు రీఛార్జ్ అవుతాయని కాబట్టి నా ముందున్న లక్ష్యం సాగు తాగునీరు ఇవ్వడమే కాకుండా గ్రామాల్లో ఉన్న సమస్యలు తీర్చి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రజలకు తెలియజేశారు. గతంలో ప్రజలకు ఇబ్బంది పెట్టి భూ కబ్జాలు ఇసుక అక్రమ రవాణా స్కాములు చేసి ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారన్నారు. అలా కాకుండా కళ్యాణదుర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని స్థిర నిశ్చయంతో మీ ముందుకు వచ్చా నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించి అందుకు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అప్పుడే అభివృద్ధికి దోహద పడినట్లు అవుతుందని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రజలు విశేషంగా పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ చౌడేశ్వరీదేవి జ్యోతి మహోత్సవం





## అడుగడుగునా భక్తుల నీరాజనం

### జ్యోతి ఉత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రం లో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి జ్యోతి బ్రహ్మో త్సవాలలో భాగంగా శనివారం రాత్రి శ్రీ జ్యోతి మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఎ.కొత్తపల్లి గ్రామానికి చెందిన క్రీ.శే. పొట్ట నరసింహారెడ్డి వారి భార్య లక్ష్మినారాయణమ్మ కుమా రులు మాజీ జడ్పీటీసీ పొట్ట పురుషోత్తం రెడ్డి, పొట్ట ఉమాదేవి, పొట్ట జయదేవ రెడ్డి, గీతమ్మ,మల్లికార్జున రెడ్డి , పూజిత కుటుంబ సభ్యులు ఉత్సవ నిర్వాహకులు ఉభయ దా రులుగా వ్యవహరించారు. తమిళనాడు నుండి చిత్ర కళాకారులతో ఉత్సవ ఊరేగింపు రథాన్ని ప్రత్యేకంగా మాల్లె పూలు విద్యుత్ దీపాలతో అలంకరిం చారు.ఈ సందర్భంగా అమ్మవారు రథం రాత్రి 9 గంటలకు ఆలయం నుండి డప్పులు, మంగళ వాయిద్యాల నడుమ వేల మంది భక్తుల నడుమ సాం స్కృతిక కార్యక్రమా లతో సాంప్రదాయం ప్రకారం పుర వీధులు గుండా ఊరేగింపుగా గ్రామ నడిఒడ్డున వున్న ఉట్టీ వరకు భక్తులకు దర్శన మి చ్చారు. అనంతరం ఉట్టి దగ్గర జ్యోతికి ప్రత్యేక పూజలు నిర్వహించి జంతు (నల్లమేకను) బలి హరణం చేసి శాంతి పూజలు నిర్వహించా రు.అనంతరం ఉట్టి దగ్గర నుండి జ్యోతిని ఎత్తుకొని అమ్మవారి రథం ముందు భక్తుల కు దర్శనం ఇస్తూ ఆలయం వరకు తీసుకొచ్చారు. జ్యోతి దర్శనం కోసం భక్తులు అడుగడుగునా పసుపు, కుంకుమ, టెంకాయలు సమ ర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు.అమ్మవారి రథం ముందు యువకులు పెద్దలు పెద్ద ఎత్తున అల్లావ్ లు కేరింతలు కొడుతూ ఆనందం వ్యక్తం చేశారు.అమ్మవారు తిరిగి ఆలయానికి 11:30 గంటలకు పైన చేరుకుంది.అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన వారు భక్తులు కోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వ హిం చారు. అంతేకాక కర్ణాటక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారు ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశారు.యువకులు పెద్దలు తమ అభిమాన హిరోల పాటలు వచ్చినప్పుడు విజిల్స్ వేస్తూ కేరింతలు కొట్టారు. అలాగే హరికథలు కూడా ఏర్పాటు చేశారు. జ్యోతి సందర్భంగా గాజుల అంగళ్లు,ఆట వస్తువులు, సర్కస్, పిల్లలు ఆడుకునేవి రావడంతో కిక్కిరి శాయి.ఈ కార్యక్రమం లో భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐదవ తరగతి ప్రవేశాలకు ముగిసిన రెండవ విడత కౌన్సెలింగ్

## - అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ మురళీకృష్ణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2024 -25 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు రెండో విడత కౌన్సిలింగ్ పూర్తయిందని ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ మురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాగ్ సెట్-2024 ప్రవేశ పరీక్ష రాసి విద్యార్థుల మార్కులు, ర్యాంకులు ఆధారంగా మొదటి విడత కౌన్సెలింగ్ ద్వారా సీట్లు భర్తీ చేశామన్నారు. బాలుర పాఠశాలలో మిగిలిన 110 సీట్లకు ఈనెల 26న బీ.పప్పూరు గురుకుల బాలుర పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు మెరిట్ ఆధారంగా రెండవ విడత కౌన్సిలింగ్ నిర్వహించి సీట్ల భర్తీ చేసినట్లు తెలిపారు. ఈ కౌన్సిలింగ్లో ఎస్సీ, ఎస్టీ ,బీసీ కేటగిరీలలో సీట్లు భర్తీ అయ్యాయని, ఖాళీలు ఏమి లేవని తెలిపారు. ఓసి క్యాటగిరి లో మాలుగురు పాఠశాలలో 1, హిందూపురం పాఠశాలలో 1 చొప్పున మాత్రమే ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఈ రెండు సీట్లు కూడా తదుపరి మెరిట్ ఆధారంగా భర్తీ చేస్తామని ఆయన తెలిపారు. పెద్దపప్పూరు పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాల కోసం మొదటి ,రెండు విడతల ప్రవేశ కౌన్సిలింగ్ సజావుగా నిర్వహించడం పై ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన, టిడివి, బిజెపి లీగల్ సెల్ ఆత్మీయ సమావేశం...

### కూటమి అభ్యర్థులను గెలిపించాలని తీర్మానం...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో శనివారం జనసేన టిడిపి బిజెపి లీగల్ సెల్ విభాగాల ఆధ్వర్యంలో న్యాయవాదుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన టిడిపి బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. న్యాయవాదుల సంక్షేమానికి మా సంపూర్ణ సహకారం అందిస్తామని.. మా విజయానికి న్యాయవాదులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, జనసేన లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు లాయర్ మురళీకృష్ణ, టిడిపి జనసేన బిజెపి లీగల్ సెల్ విభాగాల నాయకులు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఉచిత ఖత్నా కార్యక్రమం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : అల్ హింద్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నేడు ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వ హించడం జరుగు తోందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ఉమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సుభానియా మజీద్ (రైల్వే స్టేషన్) దగ్గర ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి అనుభవజ్ఞులైన డాక్టర్ల చే ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ సభ్యులు. డి ఎస్ అమిరుద్దీన్. ఖలీలుల్లా ఖాన్, నిషాత్, నాసిర్, ఇమ్రాతుల్లా, ఫిర్దోస్, వహీద్, మాహీర్, వసీం ఖాన్, ఇస్మాయిల్, ఇర్షాద్, షబ్బీర్, అర్షాద్, తదితరులు తెలిపారు.

# వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌కు మద్దతుగా ప్రచారం..



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి వైసీపీ ఎమ్మెల్యే పార్టీ బిఎస్ మక్బుల్ హమ్మద్ కు మద్దతుగా శనివారం నల్లచెరువు గ్రామ పంచాయతీలోని మాజీ సర్పంచ్ లు రవి కుమార్ రెడ్డి, నరసిం హ రెడ్డి, ఎం పి. టి. సి రఫీ, పోరెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దేవరింటి పల్లి, రాగన్న గారి పల్లి, గజిఖాన్ పల్లి గ్రామాల్లో బిఎస్ మక్బూల్ కు మద్ద తుగా ప్రచారం నిర్వ హించారు. ముఖ్య అతిథిగా కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ భర్త పరికి సాదిక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయం లో అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసేందుకు మాట్లా డుతున్న మాటలు బూ టకమ ని, వాటిని నమ్మవద్దని అన్నారు. జగనన్న చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేదల పిల్లలకు రోజుకొక మెనూతో కడుపునిం డా భోజనం పెడుతూ ఇంగ్లీష్ మీడియం చదువులు చదివిస్తున్న సీఎం జగనన్నే మళ్ళీ రావాలని ఓటర్లకు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా ర్థులకు అందించిన సౌకర్యాలతో పాటు విద్యాభివృద్ధికి కృషిచేసిన ఘనతను ఓటర్లకు తెలియ.జేశారు. నాడు,నేడు పనుల ద్వారా బడులను ఆధునీకరించి విద్యారంగంలో సమూల మార్పులు తెచ్చినఘనత జగన్ కు దక్కుతుందన్నారు.. ఈ ప్రచార కార్యక్ర మంలో కుర్లి శివా రెడ్డి,మధు, దాదు, చెన్న కేశవ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వెంకట శివా రెడ్డి, బికారి సబ్, ఖాదర్ వలి, ఉత్తయ్య కరివేపాకు శంకర్,అబ్దుల్ రహిమాన్, నరేంద్ర రెడ్డి ఇస్మాయిల్, ఇర్ఫాన్, బాబ్జాన్, రియాజ్, రాసింపల్లి మస్తాన్, మహమ్మద్, సెక్షా వలి, అశ్రఫ్,శుకు ర్, భాషీర్,సురేంద్ర రెడ్డి, రాజా రెడ్డి, రోహిత్ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతి ఆత్మహత్యాయత్నం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరానికి చెందిన శిరీష అనే యువతి శనివారం సాయంత్రం నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. బాధితుం ాలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఐసిఐసిఐ క్రెడిట్ కార్డ్ అంది స్తానని సాయి అనే యువకుడు తనను మోసం చేశాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తొలుత ఐసిఐసిఐ క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోగా సిబిల్ క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉందని పెండింగ్లో పెట్టారన్నారు. అయితే తిరిగి అతను ఆమె పేరుతో క్రెడిట్ కార్డును పొంది రూ.6.5 లక్షలను తీసుకున్నాడని ఆమె తెలిపింది. అయితే ఆ అప్పు తనపై భారం కావడంతో అతనిని అడుగగా గత కొన్ని నెలల నుంచి తనను వేధిస్తున్నాడంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో మనస్థాపం చెంది శనివారం సాయంత్రం నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు తెలిపింది. తనకు న్యాయం చేయాలని కోరింది. ఆమెను వారి కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# టిడిపి అధికారంలో వస్తే రూ.4 వేలు పింఛన్ : బండారు శ్రావణిశ్రీ

**గార్లదిన్నె మేజర్ న్యూస్** మండలం పెనకచెర్ల. కొత్తపల్లి తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి కంచుకోట అయినటువంటి ప్రజ ఎమ్మెల్యేశ్రీ బండార శ్రావణి ముంటి మడుగు కేశవరెడ్డి ప్రజలు కార్యకర్తలు నడుమున ప్రతి ఇంటింటా చంద్రబాబు చెప్పిన సంక్షేయ పథకాలు ఆరు పతకాలి వివరిస్తూ వితంతువులు వృద్ధులు విద్యార్థులకు బల బలహీన వర్గాలకు ముందు అడుగు వేస్తూ ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న అరాచకాలను అరికట్టాలని తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి పార్టీ కలిసి మళ్లీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి , పాండు, ఇల్లూరు రామాంజనేయుల్ను, సుంక చల్ల నాగరాజు ప్రజలు నాయకులు మాజీ సర్పంచులు ఉపసర్పంచులు కార్యకర్తలు నాయకులుగ్రామ ప్రజలు కోరుకుంటున్నారు



# అధికారంలోకి వస్తే రైతాంగానికి పెద్దపీట వేస్తాం

– వైసీపీకి ప్రజా సమస్యల పట్టవు ఎన్నికల్లో గెలవడమే ధ్యాస – కృష్ణా జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం
– ఎన్నికల ప్రచారంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో టిడిపి, జన సేన బిజెపి కూటమి అధికారంలోకి రాగానే రైతాంగానికి పెద్దపీట వేస్తామని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంక టప్రసాద్ అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం కదిరి రూరల్ మండలంలోని ఎర్రదొడ్డి పంచాయతీ మీటే నాయక్ తండ, రాందాస్ తండా, వై కొత్తపల్లి , నాగూర్ మండపల్లి , ఎర్రదొడ్డి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట రాక సందర్భం గా బాణసంచా కాల్చి మహిళలు హారతులు ఇచ్చి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కందికుంట ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాగానే రైతాం గానికి, మహిళ లకు, చదువుకొనే బిడ్డలకు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజ లను అభ్యర్థించారు. ఈ మేరకు కందికుంట మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ , సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, ఉద్యాన రైతులను , వ్యవసాయ పనిముట్లు ఇవ్వకుం డా రైతాం గాన్ని పూర్తిగా దెబ్బ తీసిందని ఆరోపించారు. కేవలం ఎన్నికలలో గెలవడమే వైసిపి ధ్యాస తప్ప ప్రజలను నాదుకో వాలనే ఆలోచన లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత పంచాయతీ వ్యవ స్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పంచాయ తీలను తాండాలను బలోపేతం చేస్తామని చెప్పారు. ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చి రైతాంగాన్ని ఆదుకొని ఈ ప్రాం తాన్ని సస్యశ్యామలం చేస్తామని రైతులకు భరోసా కల్పించారు. ఎంతోమంది చదువు కొని ఉద్యోగలు లేక నిరుద్యోగులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం రాగానే నిరుద్యోగ సమస్యను పరిష్కరించి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని యువతకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ కుపేంద్ర రెడ్డి , తెలుగు యువత అధ్యక్షుడు హరి, గంగయ్య నాయుడు, బంగారు కృష్ణ మూర్తి, మాజీ ఎంపీపీ ఈశ్వర్ నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాడు మాట ఇచ్చారు నెరవేర్చారు.. నేడు మాట ఇస్తున్నారు నెరవేరుస్తారు

– జగనన్న అంటే అభివృద్ధి..చంద్రబాబు అంటే కరువు – వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు



బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాల సారథిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరు తెచ్చుకుంటే.. చంద్రబా బు నాయుడు పేరు చెబితే వెన్నుపోటు, కరువు గుర్తుకు వస్తుందని శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాం జనేయులు అన్నారు. నార్పల మండలం బొందలవాడ, రంగాపురం, జంగంరెడ్డి పల్లి, గూగూడు, మూగేతిమ్మంపల్లి గ్రామాలలో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలసి గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. గ్రామాల్లో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. టపాసులు కాల్చుతూ, పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. గడపగడపకు తిరుగుతూ, జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాల పెంపును ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా మరోసారి జగనన్నను చేసుకుంటే మరింత సంక్షేమాన్ని అందిస్తారని వివరించారు. వీరాంజనేయులు మాట్లాడు తూ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో పేద ప్రజల అభ్యున్నతికి మరింత సంక్షేమాన్ని చేకూరే విధంగా ఉందన్నారు. 2019లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చా రన్నారు. అదే బాటలో 2024లో మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని జగనన్న నెరవేరుస్తారన్నారు. రెండు విడతల్లో పెన్షన్ రూ.3000 నుంచి రూ.3,500 వరకు పెంపు, వైయస్సార్ రైతు భరోసా సాయం రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచుతూ, ఏటా రూ. 16 వేల చొప్పున ఐదేళ్లలో రైతులకు ఒక్కొక్కరికి రూ.80వేలు చొప్పున సాయం చేయనున్నారు. ఇలా సంక్షేమాన్ని కొనసాగిస్తూ మరింత ప్రజలకు చేరువయ్యే విధంగా మేనిఫెస్టోని రూపొందించడం పట్ల ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న మాట ఇచ్చారు అంటే చేస్తారు అనే నమ్మకంతో ప్రజలు ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడు నెరవేర్చని అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారని వారిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరడం ఖాయం జగనన్న ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపికి ఓటు వేసి పుట్టపర్తిని కాపాడుకుందాం : మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి మేజర్ న్యూస్: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఓటు వేసి పుట్టపర్తి నియోజకవర్గాన్ని కాపాడుకుందాం అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. శనివారం సాయంత్రం పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర కు మద్దతుగా పుట్టపర్తి మున్సిపాలిటీలోని బీడుపల్లి లో అయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలంటే టిడిపి అభ్యర్థి పల్లి సింధూర రెడ్డిని ఆదరించాలని కోరారు. భూదందాలు, అరాచకాలు, దౌర్జన్యాలు, వేదింపులు పోవాలంటే వైసీపీ అభ్యర్థినీ చిత్తుగా ఓడించాలని కోరారు. వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నుంచి పుట్టపర్తి నీ కాపాడుకుందామన్నారు. వైసీపీ సైకో పాలనతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని వీటికి చరమ గీతం పాడాలంటే తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని కోరారు.టిడిపి తీసుకువచ్చిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో ఎంతో అద్భుతంగా ఉందని ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు .యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే టిడిపి లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ప్రతి ఏటా 15000 జమ చేస్తామన్నారు.18 సంవత్సరాలు నిండి 59 సంవత్సరాలు కలిగిన మహిళలకు ఏటా 18,000 ఆడబిడ్డ నిధి కింద జమ చేస్తామన్నారు. అలాగే రైతన్నలను ఆదుకునేందుకు ఏడాదికి పంట పెట్టుబడి ఆర్థిక సాయం కింద అర్హులైన రైతులకు 20,000 వారి ఖాతాలో జమ చేస్తామన్నారు. ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా అందిస్తామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు.. అంతేగాకుండా ప్రస్తుతం ఇస్తున్న 3000 పెన్షన్ను అదనంగా 4000 పెంచి ప్రతి నెల అందజేస్తామన్నారు.



## రూరల్ మండలంలో జోరుగా వైసిపి ప్రచారం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలంలో వైసీపీ నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వైసిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం కక్కలపల్లి కాలనీ పంచాయతీలోని సుందరయ్య కాలనీ, బి ఎన్ ఆర్ కాలనీ, జాకీర్ కొట్టాలు, సీయోను పురం, దండోరా నగర్, ఆదర్శనగర్ కాలనీలలో తోపుదుర్తి శైలజ రెడ్డి, వైసీపీ రూరల్ మండల కన్వీనర్ కే రాధా ధనుంజయ యాదవ్, వైసీపీ మహిళా నాయకురాలు గంగుల భానుమతి, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి సావిత్రమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను అందిస్తూ వచ్చే రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ రెడ్డి, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కక్కలపల్లి పంచాయతీలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో మౌలిక సదుపాయాల పరిష్కారానికి పెద్దపీట వేశారని తెలిపారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే కక్కలపల్లి పంచాయతీని అభివృద్ధిలో ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుకుందామని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాయపల్లి మాజీ సర్పంచ్ భూమిరెడ్డి సావిత్రమ్మ, వార్డు సభ్యులు ఫర్జానా, ఫక్రుమ, లతమ్మ, అరుణమ్మ, వైసిపి నాయకులు రామ్మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పొరుగు వారిపై దాడి చేసి..
## సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేసిన వ్యక్తి..



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: తన పొరుగింటి మహిళ పట్ల అమా నుషంగా ప్రవర్తిస్తూ, తరచూ వేధిస్తూ, శని వారం ఆ మహిళ జీవ నాధారమైన దుకాణాన్ని ధ్వంసం చేయడంతో .. ఈ సంఘటనను భరించలేక సదరు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయం తెలుసుకున్న సదర వ్యక్తి పోలీసులు తనపై చర్యలు తీసు కుంటారని భయంతో సెల్ టవర్ ఎక్కి ఓ వ్యక్తి హంగామా సృష్టిం చారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మలక వేముల క్రాస్ కి చెందిన ఓ వ్యక్తి తన పొరుగు ఇంటిలో ఉన్న మహిళ పట్ల తరచూ అసభ్యంగా ప్రవర్తించే వాడని, ఈ విషయమై తరచూ వివాదాలు జరిగేవి అన్నారు. శనివారం ఉదయం ఆ మహిళ జీవనాధా రంగా ఏర్పాటు చేసుకున్న దుకాణంలో ప్రవేశించి తినుబండారాలను, సామాగ్రిని వీధిలోకి విసిరివేసి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఈ సంఘటనతో భయ భ్రాంతురాలు అయిన బాధితురాలు పోలీ సులకు సమాచారం అందివ్వడం జరిగిందన్నారు. ఈ విషయమై విచారణ కు వచ్చిన పోలీసులు పట్ల అమర్యాదగా బాధితుడు ప్రవర్తిం చాడని వారన్నారు. పోలీసులు చర్యలు తీసుకుంటారనే భయంతో సమస్యను పక్కదారి పట్టించడానికి సమీపంలోని సెల్ టవర్ ఎక్కి సుమారు రెండు గంటల పైగా హంగామా సృష్టిం చారన్నారు. మహిళ పట్ల అమా నుషంగా ప్రవర్తించి, దాడిని కప్పిపుచ్చు కోవడానికి ఈ చర్యకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరారు.

# సూపర్ సిక్స్ పథకాలే పేదలకు వరం

### – టిడిపి ఎమ్మెల్యే పార్టీ కందికుంట ని గెలిపించాలని కందికుంట యశోద దేవి ఇంటింటా ప్రచారం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత ప్రకటించిన ఆరు పథకాలే పేదలకు వరంగా మారిను న్నాయని.. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే ఈ ఆరు పథకాలను అమలు చేయడం జరుగు తుందని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి యశోదాదేవి పేర్కొ న్నారు. శనివారం పట్టణంలోని ఐదవ వార్డులో ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని కందికుంట యశోద దేవి కొనసాగించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఓట్ల రూపంలో అపార్టీని వచ్చే ఎన్నికల్లో తిరస్కరించాలని కోరారు. పేదల కోసం వారి సంక్షేమం కోసం ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కందికుంట వెంకటప్రసాద్ కదిరి ఎమ్మెల్యే అయితే



మీ సంక్షేమం కోసం పాటుపడతారన్నారు . ఈ సందర్భంగా అని ఈనెల 13న జరిగే పోలింగ్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకటప్రసాద్ ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టిడిపి, బిజెపి,జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి ఉమ్మడి అభ్యర్థి కందికుంటను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ కష్టపడి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కంది కుంట వెంకటప్రసాద్ ను అత్యధిక మెజా ర్టీతో గెలిపించు కోవాలని తెదేపా నియోజవర్గం అబ్జర్వర్ వహీద్ పిలుపు నిచ్చారు. శనివారం మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో పార్టీ మండల నాయకులతో సమావేశం నిర్వ హించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అధోగతి పరిస్థితులలో ఉందని రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో నడిపించాలంటే చంద్రబాబు నాయుడే సమర్థుడ న్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథ కాలతో పాటు మహిళా అభ్యున్నతికి అనేక సంక్షేమాలు అందిం చుటకు ముందుకు వస్తున్న చంద్రబాబు నాయుడును గెలుపుకు కృషి చేయాలన్నారు. అలాగే తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ నియో జవర్గంలో చేసిన అభి వృద్ధి గురించి, తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టబోయే పథకాలను ప్రతి ఇంటికి వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి కందికుంట వెంక టప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపిం చుటకు ప్రతి కార్యకర్త నడుం బిగించాల న్నారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మస్తాన్, గోవిందు, సోంపాలెం



నాగభూషణం, ఉత్తన్ననాయక్, తెలుగు యువత అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, రజక సాధికార కమిటీ అధ్యక్షులు మీ రాశి వేమ నారాయణ, మాజీ ఎంపీటీసీ రమణయ్య, కృష్ణనాయక్, మల్లెపూల రవి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ నాయుడు, ఆనంద్ ఎంఎస్ శ్రీనివాసులు, జియావుల్ల హనుమంత్ రెడ్డి, లక్ష్మన్న,బూత్ కన్వీనర్ వెంకటరమణ, హనుమంతు రెడ్డి, రమణ, పిజి శ్రీనివాసులు, కాముష్ ఎస్సీ నాయకులు లక్ష్మన్న,కుల్లాయప్ప, జిల్లా రవి తదితరులు పాల్గొన్నారు